**పత్రికా రచనలో ఆసక్తిగలగలవారికి ఆహ్వానం**

పత్రికా రచనపట్ల ఆసక్తిగల డాక్టర్లు, ఇంజనీర్లు, విశ్రాంత పత్రికారచయితలకు , యువతకు, విద్యార్థులకు అవకాశం. మరిన్నివివరాల కోసం సంప్రదించండి

సెల్ :9440662699

rv@rajadhanivartalu.com

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

# రాజధాని వార్తలు

**కావలెను**

తెలుగు డీటీపీ చేయగలిగిన యువతీ, యువకులు కావలెను. సంప్రదించవలసిన నెంబరు

సెల్ :9440662699

rv@rajadhanivartalu.com

ఆదివారం 8 నవంబరు, 2015 అమరావతి. సంపుటి : 1 సంచిక : 6 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | www.rajadhanivartalu.com, facebook.com/rajadhaniv | పేజీలు 8 | వెల : రూ. 5.00

భూ సమస్యల పరిష్కారానికే 'మీ ఇంటికి-మీ భూమి' — వివరాలు 2లో

అమరావతి నిర్మాణం అత్యాశే.. — వివరాలు 3లో

పేదలకు, రోగులకు బాబు వరాలు — వివరాలు 3 లో



నవయుగ సత్యభామలు — ఆమె — వివరాలు 5 లో

మంత్రుల చేతివాటం - ముఖ్యమంత్రి విచారణ జరపాలి - సీపీఎం. బాబూరావు — వివరాలు 3లో



ఆర్ఎస్ఎస్ డైరెక్షన్.. మోడీ యాక్షన్ — వివరాలు 4 లో

నదుల అనుసంధానంతోనే అభివృద్ధి - ఏపీ సీఎం చంద్రబాబు — వివరాలు 6లో


అల్లో ఇల్లో — వివరాలు 8 లో



# ఆకాశంలో నిత్యజీవిత అవసరాలు

***మొన్న టమాటో.. నిన్న ఉల్లి..***

*నేడు పప్పులు, నూనెలు, బియ్యం, కూరగాయల ధరలు రెక్కలు కట్టుకుని పైపైకి ఎగిసిపోతుండగా, వాటిని కొనలేక సామాన్యుడు కుదేలైపోతున్నాడు. వర్షాలు పడకపోవడం వల్ల పంటల దిగుబడి తగ్గి 'అవసరాలు-సరఫరా'లో సమస్యలు రావడం సహజమే. కానీ నిత్యజీవితావసర వస్తువుల వ్యాపారంలో ప్రభుత్వం లేకపోయినా, వాటి ధరలు ఎలా ఉన్నాయి, సరఫరా ఎలా ఉంది తెలుసుకుని నిత్యజీవితావసర వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు అవసరమైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. కాగా, ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉన్న విషయం తెలిసిందే. ఇది కొత్త సమస్య కాదు. ఒకటి రెండేళ్లు వాతావరణం అనుకూలించకపోవడం సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. ఇది గమనించే వాతావరణం అనుకూలించిన సమయంలో బాగా పండిన పంటలను సేకరించి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ఏర్పాట్లు ఉండాలి. గతంలో అలాగే జరిగేది.*



**రావా ప్రతినిధి, రాజధాని** కానీ ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఉంది. పప్పు దినుసులు, వంట నూనెలు, ఆహార ధాన్యాల ధరలు గతంతో పోలిస్తే 50 శాతానికి పైగా పెరిగి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. ధరల పెరుగుదలకు వ్యాపార వర్గాలు చెప్పే సాకులు ఎంతవరకు నిజం అని పరిశీలించే వారే కరువయ్యారు. గడిచిన రెండేళ్లుగా పరిస్థితి ఇదే. కానీ ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు కనబ డదు. వర్షాభావ పరిస్థితులను అటు ఉంచితే నిత్యజీవితావసర వస్తువుల కొరత, వ్యాపార వర్గాల మాయేననే విషయం పలుసార్లు రుజువైంది. అనేకసార్లు ప్రభుత్వ నిఘా వర్గాల దాడిలో వస్తులవుల నిల్వలు బయటపడు తుండడం చర్విత‌చరణమే. ధరలు పెరుగుతూ పోయినా నియంత్రించే వారు లేరు అనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో ఉండడం దురదృష్టకరం. ఈ రెండేళ్లలో కూడా వర్షాభావ పరిస్థితులు దేశం మొత్తం ఒకే విధంగా లేవు, సాధారణ వర్షపాతం నమోదు కాకపోయినా కొన్ని చోట్ల వర్షాలు బాగానే పడ్డాయి. అయినా దాని ప్రయోజనం మాత్రం ప్రజలకు దక్కలేదు. పప్పులు, నూనె గింజల ధరలు వాతావరణ పరిస్థితులతో సంబంధం లేకుండా పెరుగు తూనే ఉన్నాయి. పప్పులు నూనెలు విషయంలో ఇటీవల సంవత్సరాల్లో దిగుమతులు విపరీతంగా పెరిగాయి. ఇతర దేశాల నుంచి విరివిగా దిగుమతులు జరిగిన దేశీయో త్పత్తి ధరలు పడిపోయిన దాఖలాలు లేవు. అవసరాలకు సరిపడా ఉత్పత్తులు లేనప్పుడు ధరలు పెరుగుతున్నాయి కానీ రైతులకు ఉత్పత్తులపై మంచి ధరలు మాత్రం రావడం లేదు. అంత బాగా పండినప్పుడు అవసరానికి మించి పంటలు వచ్చాయని కారు చౌకధరలకు వ్యవసాయో త్పత్తులు అమ్ముకున వలసిన దుస్థితిలో రైతులు ఉన్నారు. దీని గురించి పట్టించుకునే నా ధ: డ కనపడడు.

సాంకేతిక విప్లవంతో ప్రపంచం చిన్నదై పోయిందని అనుకుంటున్న రోజుల్లో దేశంలో వివిధ వస్తువుల లభ్యతను అంచనా వేసి ఇతర దేశాల నుంచి దిగుమతులు చేసుకోవచ్చు. అలా చాలాసార్లు జరుగుతూనే ఉంది. పప్పులు, నూనె గింజల విషయంలో దిగుమతులు పెరిగిపోతూ ఉన్నా వాటి ఉత్పత్తిని పంచడానికి చర్యలు తీసుకున్నట్లు కనపడదు. దేశంలో వీటి ఉత్పత్తి పెంచడంకన్నా విదేశాల నుంచి దిగుమతులు చేసుకోవడం గిట్టుబాటుగ ఆఉంటుందని ప్రభుత్వం భావిస్తూ ఉండి ఉండవచ్చు. ఈ విషయంలో ప్రభుత్వ దృక్పథంలో మార్పు అవసరం.

నిత్యజీవితావసర వస్తువుల లభ్యత విషయంలో ఈ వ్యాపారం దేశంలో ఏ విధంగా నడుస్తుంది అని పరిశీలించాల్సిన అవసరం ఉంది. బహుళ జాతి సంస్థలు భారీ స్థాయిలో ఈ వ్యాపారంలోకి ప్రవేశించడం దేశంలో బడా వ్యాపారులు వీరితో చేతులు కలపడం ఈ వ్యాపారంలో ప్రభుత్వ పాత్ర నామమాత్రమైంది.

నిత్యజీవితావసర వస్తువులు ముఖ్యంగా బియ్యం, గోధుమలు తదితర ఆహార ధాన్యాల ధరల నియంత్రణకు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచడానికి గతంలో భారత ఆహార సంస్థ కీలక పాత్ర పోషించింది. భారత ఆహార సంస్థ ఆహార ధాన్యాలను సమృద్ధిగా సేకరించి నిల్వలు ఉండేటట్లు చూసేది. వరుసగా రెండు మూడేళ్లు వర్షాభావ పరిస్థితులు ఉన్నా, దిగుబడులు తగ్గినా ఆహార ధాన్యాల కొరత కనిపించేది కాదు. ధరలు హద్దు అదుపు లేకుండా పెరగలేదు.

ధాన్య సేకరణ రాష్ట్రాలకు వదిలివేయడంతో భారత ఆహార సంస్థ పాత్ర తగ్గిపోయిందని అంటున్నారు. వంద కోట్లకు

2 లో

కార్యాలయాల తరలింపుపై

# ప్రభుత్వం మల్ల గుల్లాలు

**రావా ప్రతినిధి, రాజధాని** ఈ సంవత్సరం ఆగస్టు నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ ప్రాంతంలోనే ఎక్కువ రోజులు ఉండటం ప్రభుత్వ కార్యాలయాలు మాత్రం హైదరాబాద్‌లో ఉండటం పాలనలో ఇబ్బందులను కలిగిస్తున్నది. ఉన్నతాధికారులు, హైదరాబాద్ విజయవాడల మధ్య తరుచు రాకపోకలు సాగిస్తున్న ప్రభుత్వం యంత్రాంగం లేకపోవడం పరిపాలన సజావుగా సాగడానికి ఇబ్బందులు కలిగిస్తున్నది. ప్రభుత్వ కార్యాలయాలను దశల వారీగా రాజధాని ప్రాంతానికి తరలించడానికి గత కొద్ది నెలలుగా ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధాలు ఉండే కార్యాలయాలను మొదట తరలించి ఆ తరువాత మిగిలిన కార్యాలాయాలు తరలించడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. కార్యాలయాలకు అనువైన భవనాల లభ్యత, ఉద్యోగుల వసతి సౌకర్యం ప్రధాన సమస్య. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని నియమించడం, ఆ సంఘం విజయవాడ, గుంటూరు ప్రాంతాలలో కొన్ని భవనాలను ఎంపిక చేయడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులు ఇక్కడికి రావడానికి వసతి సౌకర్యంతో పాటు వారి పిల్లల స్థానికతపై స్పష్టత రావాలని ఉద్యోగులు పట్టుబట్టారు. విద్యా సంవత్సరం మధ్యలో ఉండటం వాళ్ళ కుటుంబాలను హైదరాబాద్‌లోనే ఉంచి తాము వేరుగా రావలసి ఉంటుందని, ఇందువల్ల రెండు చోట్లా సంసారాలు నడిపించుకోవలసి వస్తుందని ఉద్యోగుల భావన. ఇందువల ఖర్చులు రెండింతలు పెరిగిపోతాయని వారు ఆందోళన వెలిబుచ్చారు. కాగా రాజధాని ప్రాంతంలో ఇళ్ళ అద్దెలు పెచ్చు స్థాయిలో ఉన్నాయని, ఉద్యోగులకు అందుబాటులో లేవని ఉద్యోగులు అన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వాస్తవ దృష్టితోనే పరిశీలించింది. స్థానికత విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అయితే ఈ స్పష్టత అమలులోకి రావడానికి కేంద్ర స్థాయిలో సవరణలు చేయవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతిపాదనలను కేంద్రానికి పంపింది. అయితే ఉద్యోగులలో మాత్రం స్థానికత విషయంలో ఇంకా కొన్ని అనుమానాలు ఉన్నాయి. ఉద్యోగులకు రెండు చోట్లా అద్దె ఇచ్చే విషయం పరిశీలించ డానికి ప్రభుత్వం అంగీకరించింది. కాని ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించినట్లు నవంబరు నుంచి జూన్ వరకు మూడు దశలలో ఉద్యోగుల తరలింపును వారు అంగీకరిం చలేదు. కొన్ని కార్యాలయాలను కాక మొత్తం సచివాలయాన్ని ఒకే సారి తరలించాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావలసి ఉంది. విద్యా సంవత్సరం అయిపోయిన తరువాత వచ్చే జూన్, జులైలలో రాజధాని ప్రాంతానికి తరలి రావడా నికి ఉద్యోగులు సుముఖత వ్యక్తం చేశారు. ఈ విషయంలో చర్చలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. శాశ్వత సౌకర్యం ఇవ్వలేకపోయిన తాత్కాలిక సౌకర్యం కలిగించ డానికి ముఖ్యమంత్రి సంసిద్ధత వ్యక్తం చేయడం ఉద్యోగ సంఘాల నాయకులకు సంతృప్తిని చ్చింది. ప్రభుత్వంలో పరిస్థితి ఇలా ఉండగా ప్రభుత్వ కార్యాలయాల తరలింపులో జరుగుతున్న హడావిడిపై విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌లో పది సంవత్సరాలు కొనసాగే అవకాశమున్నా శాశ్వత నిర్మాణాలు చేయకుండా తాత్కాలిక ప్రాతిపదికన కార్యాలయాల తరలింపు భారీ ఎత్తున నిధుల దుర్వినియోగానికి దారితీస్తుందని వీరి వాదన. నిధుల కొరత ఉన్నదని పదేపదే ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం ఇంత భారీ ఎత్తున నిధులు ఖర్చు చేయడంలో ఔచిత్యమేమిటని వీరు ప్రశ్నిస్తున్నారు. మంత్రులు అధికారులు ఒకే చోట ఉండటం పరిపాలన సౌలభ్యానికి ఉపయోగపడినా వేరు వేరు చోట్ల ఉండి కూడా పరిపాలన సాగించే సౌలభ్యం సాంకేతిక పరంగా ఇప్పుడున్న దనే విషయం మరిచిపోరాదని వీరి వాదన. ఈ అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని తొందం ్పాటు నిర్ణయం కాకుండా సముచిత నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాలని వీరు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం చేస్తున్న ప్రయత్నాలతో ప్రభుత్వ కార్యాలయాల తరలింపుపై త్వరలోనే ఒక స్పష్టమైన ప్రణాళిక సిద్ధమవుతుందని ఆశించవచ్చు.

రాజధాని నిర్మించేది

# సింగపూర్ సంస్థలా.....హవ్వ....




మాట్లాడుతున్న డి.ఎస్ ఎన్ వీ ప్రసాదబాబు, కృష్ణంరాజు

**రావా ప్రతినిధి, రాజధాని :** వేలాదికోట్లరూపాయలతో నిర్మించబోతున్న రాజధానినగరానికి గ్లోబల్ టెండర్లను పిలవ కుండా స్విస్ ఛాలెంజ్ అనే వివాదాస్పద ప్రక్రియను అనుసరించాలనుకోవడం శోచనీ యమని ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యయన కమిటి డిమాండ్ చేసింది. ఇష్టమైన వారికి అర్హతలున్నా కాంట్రాక్ట్‌ని దక్కించుకోవడానికే ఈ విధానాన్ని ప్రకటించారని, అసోసియేషన్ అధ్యక్షుడు వీవీఆర్ కృష్ణంరాజు దుయ్యబట్టారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది డి.ఎస్ ఎన్ వీ ప్రసాదబాబు, వివిధ రంగాల నిపుణులతో కూడిన అధ్యయన కమిటి సీఆర్‌డీఏ పరిధిలోని గ్రామాల్లో పర్యటించి ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారన్నారు. పారదర్శ కతకు తావులేని స్విస్ ఛాలెంజ్ విధానాన్ని ప్రపంచంలో కేవలం దక్షిణకొరియా, చిలీ, దక్షిణ ఆఫ్రికా, ఇండోనేషియా, ఫిలిఫ్ఫిన్స్ మాత్రమే అనుసరిస్తున్నాయని వారు తలిపారు. ఈ ప్రక్రియను సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) వ్యతిరేకించిందని వారు తెలిపారు. సింగపూర్ కు చెందిన అసెండాస్-సింగ్‌బ్రిడ్జ్, సెంబ్‌కార్ప్ డెవలప్‌మెంట్ అనే కంపెనీలకు చంద్రబాబు అప్పగించాలనుకుంటున్నారని అయితే రాజధాని నగరాన్ని నిర్మించే స్థాయిలేదని వారు తెలిపారు. ఈ రెండు కంపెనీలు పలుదేశాల్లో రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌గానే ఉన్నాయని అటువంటి కంపెనీలకు అమరావతి నిర్మాణపనులు అప్పగించడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఐదేళ్ల క్రితం చైనా, సింగపూర్ ప్రభుత్వాలు బీజింగ్‌కు 30 కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన నగరాన్ని నిర్మించాలని అట్టహాసంగా శంకుస్థాపన చేసి పదేళ్లలో నగర నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటివరకు మూడు చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో మాత్రమే పనులు పూర్తి చేయగలిగారని వారు తెలిపారు. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న రెండు ప్రభుత్వాలే చిన్న నగరాలను నిర్మించలేక చతికిలపడితే దానికంటే ఏడురెట్లు పెద్దదైన 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన అమరావతి నగారానికి మాస్టర్ డెవలపర్స్‌లో ఒకటైన జురాంగ్ ఇంటర్నేషనల్ విశాఖ నగరంలో జురాంగ్ లగ్జరీ విల్లాస్ నిర్మాణానికి అంగీకరించిన మధ్యలోనే చేతులెత్తిన చరిత్రకలిగిన కంపెనీలకు నగర నిర్మాణాన్ని అప్పగించే బదులు గ్లోబల్ టెండర్లు పిలవాలని వారు సూచించారు. ఈ అధ్యయనంలో రైతులు అప్పగించిన భూములకు సంబంధించి అనేక అనుమానాలున్నాయని, వాటిని నివృత్తి చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. రాజధాని అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఇక్కడి భూములు రూ. 2.50 కోట్లు పలుకుతుండటంతో సామాన్యప్రజలకు

2 లో

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, వార పత్రిక

రాజధాని వార్తలు



నవ్యాంధ్ర రాజధానిలో 29 గ్రామాలతో పాటు అమరావతి, తుళ్ళూరు, తాడికొండ, పెదకాకాని మండలాలు, తాడేపల్లి, మంగళగిరి మున్సిపాలిటీలు, గుంటూరు, విజయవాడ నగరాలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో మీ ముందుకు రాబోతున్న సమగ్ర వార పత్రిక "రాజధాని వార్తలు"

గమనిక : 'రాజధాని వార్తలు' వారపత్రిక వార్షిక చందాలు, ప్రచార ప్రకటనల కొరకు సంప్రదించాల్సిన మా చిరునామా : రాజధాని వార్తలు

డో.నెం. 6-45/1, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా (ఆం.ప్ర) పిన్ : 522237

సెల్ : 9440662699

email : rv@rajadhanivartalu.com, www.rajadhanivartalu.com

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
రాజధాని వార్తలు

# కలం

## గట్టిమేల్ తలపెట్టవోయ్...

పదిరోజుల క్రిందట హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ వాషింగ్టన్‌లో మాట్లాడుతూ తుపాకులున్న దేశం కాదు తిండిగింజలున్న దేశానిదే ఆధిపత్యం అంటూ ప్రకటించినా మన వారికి పట్టడంలేదు. పండించే భూములను, రైతులను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. అన్నపూర్ణగా భాసిల్లే ఆంధ్ర రాష్ట్రంలో రైతులు, కౌలురైతులు ఆత్మహత్యలు చేసుకోని రోజేలేదు. వర్షాభావ పరిస్థితుల్లోని రైతులకు, రైతుకూలీలు బతకలేని పరిస్థితులకు గురవుతున్నారు. ఆకాశాన్నంటే ఎరువుల ధరలు, విద్యుత్, కూలీరేట్లతో అప్పుల మీద అప్పులు చేసి పంటచేతికొస్తుందన్నతరుణంలో వరదలు ముంచి... చేతికందిన పంటను నోటికిరాకుండా చేస్తున్నా వీరికి భరోసా నిచ్చే నాధుడే లేరు....ఇదే పరిస్థితి పశ్చిమ బెంగాల్‌లో ఎదురైతే... కొట్టుకుపోయిన నారుతో రైతులు దిగాలు పడితే ప్రభుత్వం స్పందించి మళ్లీ నాట్లు వేసుకునేందుకు వెంటనే ఆర్థిక సహాయం అందించింది. ఇలాంటి చర్యలు మనం కూడా చేపట్టాలి. రాష్ట్రంలో 80 శాతం మంది వ్యవసాయం మీద బ్రతికేవారే ...వ్యవసాయం,సైన్సు, విద్యకు సరైన ప్రాతినిథ్యం కల్పించకపోతే దేశభవిశ్యత్ ఊహించడానికి కూడా కష్టంగా ఉంటుంది. దుబారా తగ్గించుకుంటే రైతుల ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం ఏమంత కష్టంకాదు. గ్రామీణ ఆర్థిక వనరులే దేశానికి వెన్నెముకఅని నాయకులు మరచి పోరాదు. నాయకులు ఆశయాలు, లెక్కలు వింటానికి బాగానే ఉండొచ్చు. అయితే ఫలితాలు మాత్రం శూన్యం...అని స్వామినాథన్ స్వయంగా చెప్పారు. ఇప్పటివరకు మృతిచెందిన రైతుల వివరాలను అధికారులు నమోదు చేసుకున్న దాఖలాలు లేవు. విదేశీ కంపెనీల చుట్టూ ప్రదక్షణలకేసమయం కెటాయిస్తున్నారుగాని, రాష్ట్రసమస్యలను పట్టించు కోకపోవడం రైతులను కుంగదీస్తుంది. దేశ, కాల,మాన పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా ఆర్థిక వనరులను పునాది స్థాయినుండి కాకుండా పైపైన అద్దాల మేడలు ఆకాశహర్మ్యాలు చేపడతానంటం జాతిద్రోహమే....

ఏడాదిన్నర క్రితం చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు దేశంలోని ముఖ్యమంత్రులందరినీ ఆహ్వానించారు. రాజధానిలేని రాష్ట్రానికి ఎందుకంత ఖర్చు అని ప్రతిపక్షాలు నిలదీస్తే కేంద్రం ఎక్కువ నిధులిస్తే దేశంలోని మిగతా ముఖ్యమంత్రులు ఆక్షేపణలు తెలుపకుండా ఉండటానికని లోకేష్ సెలవిచ్చారు. కానీ ప్రమాణ స్వీకారానికి ఖర్చు మాత్రం తడిసి మోపెడయ్యింది. ఒక రాష్ట్రంలో అనేక మతాలకు సంబంధించిన ప్రజలు కలసిమెలసి జీవిస్తారు. అందరినీ, అన్నిపండగలను సమాన దృష్టిలో చూడవలసిన ముఖ్యమంత్రి గోదావరి పుష్కరాలంటూ రూ.1,600 ఖర్చు చేశారు. దాంట్లో పుణ్యం ఎంతో తెలియదు కాని అతి ప్రచారానికి 29 జీవితాలు బలైపోయాయి. నిన్నటికి నిన్న రాజధాని ప్రారంభోత్సవానికి ప్రధాని, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, వివిధ దేశాల నాయకులు, రాయబారులు పారిశ్రామికవేత్తలు, కేంద్ర, రాష్ట్ర మంత్రులులతో ఆర్భాటంగా ప్రారంభించారు. ప్రతిపక్షాలు ఆరోపణల ప్రకారం దానిఖర్చు రూ.400 కోట్లు. అయితే ఏడాదిన్నర కాలంలో కేంద్రం మనకిచ్చింది రూ.1000కోట్లు. అదే బీహార్ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోడీ ఆ రాష్ట్రానికి లక్షానూట ఇరవై కోట్లు ప్రకటించారు. ఇప్పటికీ కేంద్రాన్ని నిలదీసింది లేదు...అతి, వృధాఖర్చులు పెట్టకుండా చంద్రబాబునాయుడు రైతులను ఆదుకుంటే ప్రభుత్వం మీద ఎంత గౌరవం ఉండేదో ...నిజం చెప్పాలంటే ప్రభుత్వాలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటానికి అరచేతిలో వైకుంఠాలు చూపుతున్నాయని ప్రజలు తెలుసుకుంటున్నారు. ప్రజలకు కావాల్సినవి చెయ్యకుండా, ప్రభుత్వాలు ఎంతకాలమో మనలేవని ఇప్పటికైనా గుర్తెరిగి ప్రజావసరాలకు ప్రాముఖ్యత నివ్వాలి. రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకునే చర్యలు చేపట్టాలి. మేధావులు,నిపుణులు హరితవిప్లవకారుల సూచనలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం రైతు భవిష్యత్‌కు గట్టిమేలు తలపెట్టాలి.

# తుర్లపాటీయం



(గతవారం తరువాయి)

చైర్మన్ డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు గారు లేచి "పొట్టి శ్రీరాములుగారు రాష్ట్రం కోసం 50 రోజులుగా కఠోర నిరాహారదీక్ష చేస్తుండగా, మనం ఒక్క గంట సేపు భోజనాన్ని వాయిదా వేయలేమా" అంటూ ఆవేశ పూరితంగా మహోపన్యాసం చేసే సరికి సభికులందరు ఆయన వాదంతో ఏకీభవిస్తూ కరతాళధ్వనులు చేశారు! చివరికి మద్రాసుతో కూడిన ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్నే కోరుతూ సభ తీర్మానించినట్టు ప్రకాశం గారు ప్రకటించారు!

వెంటనే ప్రకాశం గారు, బులుసు సాంబమూర్తి గారు, మోతే నారాయణరావు గారు, మరి కొందరు ప్రముఖులు పొట్టి శ్రీరాములుగారు నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ బులుసు సాంబమూర్తి గారి నివాస గృహానికి చేరుకున్నారు. నేను కూడా వారితోపాటు వెళ్లాను.

***నెహ్రూను నమ్మని శ్రీరాములు!***

"మద్రాసు నగరంతో కూడిన ఆంధ్రరాష్ట్రం నిర్మించాలని అఖిలాంధ్ర మహాసభ తీర్మానించింది. తీర్మానాన్ని ప్రధాని నెహ్రూకు పంపాము. ఇక మీరు దీక్ష విరమించండి". అని బులుసు సాంబమూర్తి గారు అప్పుడే స్పృహలోకి వచ్చిన శ్రీరాములుగారి చెవిలో గట్టిగా చెప్పడం వినిపిస్తున్నది. ఆయన గద్గద స్వరంతో "నెహ్రూ ఆంధ్రరాష్ట్రం ఇస్తానన్నాడా" అని ఎదురు ప్రశ్న వేశారు. "ఇంకా ఏ ప్రకటనా రాలేదు. ఏదో క్షణంలో వస్తుంది. మీరు దీక్ష విరమించండి". అని ప్రకాశం గారు చెప్పారు. కాని, శ్రీరాములు గారు ఏమీ మాట్లాడకుండా విరమించన్నట్టు చెయ్యి వూపి, ఆ గోడవైపు తిరిగి పడుకున్నారు. అదీ ఆయన పట్టుదల!

అంతకు పూర్వం బహుశా 1952 మే నెలలో అనుకుంటాను, విజయవాడ నాస్తిక కేంద్రంలో జరిగిన సర్వోదయ మహాసభలో శ్రీరాములు గారిని చూశాను. అప్పుడు ఆయన నల్లగా, ధృడంగా వున్నారు. కాని, నిరాహార దీక్ష 50వ రోజున చూచినప్పుడు ముఖం తెల్లగా పాలిపోయింది రక్తహీనతతో కళ్లు ఎక్కడో లోతుకుపోయాయి. చిక్కి శల్యావశిష్టంగా వున్నారు.

ఆ మరునాడు – డిశంబరు 8వ తేదీన కూడా – మద్రాసులో వున్నాము. నెహ్రూ నుంచి టెలిగ్రామ్ వచ్చింది. ఆంధ్రరాష్ట్రం ఇస్తున్నామని కాదు – ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను పరిశీలిస్తున్నామని! ఆ టెలిగ్రామ్ తీసుకుని, ప్రకాశం, బులుసు సాంబమూర్తి ప్రభృతులు శ్రీరాములు గారి వద్దకు వెళ్లారు. సాంబమూర్తి గారు శ్రీరాములు గారి చెవిలో నెహ్రూ టెలిగ్రామ్ విషయం గట్టిగా చెప్పారు.

"నెహ్రూ ఆంధ్రరాష్ట్రం ఇస్తానన్నాడా" అని ఆయన గద్గద స్వరంతో ప్రశ్నించారు. "పరిశీలిస్తున్నారట!" అని సాంబమూర్తి గారు చెప్పారు. "అబ్బే!" అని శ్రీరాములు గారు దీక్ష విరమించిన్నట్టు చేతులు వూపి, గోడ వైపు తిరిగి పడుకున్నారు! అంతే! 1952 డిసెంబరు 15వ తేదీ రాత్రి ఆయన ఆంధ్రరాష్ట్రం కోసం ఆత్మబలిదానం చేసిన అయిదవ రోజున కాని –19వ తేదీన – ప్రధాని నెహ్రూ ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మిస్తున్నట్టు ప్రకటించలేదు. ఈ లోగా ఆంధ్రజిల్లాలలో ప్రజలు ప్రభుత్వాన్నే స్తంభింపజేశారు!

***రాజాజీ రహస్య నివేదిక***

ప్రజాస్వామిక వాది అయిన నెహ్రూ ఆంధ్ర ప్రజాభిప్రాయాన్ని మన్నించడంలో అంత ఆలస్యం చేయడానికి కారణం లేకపోలేదు. శ్రీ పొట్టిశ్రీరాములు పగలు నిరాహార దీక్ష అంటూనే రాత్రి అయ్యేసరికి మర్రి వూడల రసాన్ని త్రాగుతున్నారని, దానిలో ఎన్నో పోషక విలువలు వున్నాయని, అందువల్ల ఆయన మృతి చెందరని, కాబట్టి ఆయన దీక్షను ఖాతరు చేయనక్కరలేదని ఆనాటి మద్రాసు ముఖ్యమంత్రి రాజాజీ ప్రధాని నెహ్రూకు రహస్యంగా నివేదిక పంపారట! అందువల్లనే, ప్రధాని నెహ్రూ పొట్టి శ్రీరాములు గారి నిరాహార దీక్షను గురించి పట్టించుకోలేదని ప్రతీతి!

***"ఆంధ్రకేసరి" సభకు అధ్యక్షత....***

ఆ సందర్భంగానే నాకు ఆంధ్రకేసరి ప్రకాశం గారి సభకు అధ్యక్షత వహించే అవకాశం కలిగింది. పొట్టి శ్రీరాములు గారి నిరాహారదీక్ష జరుగుతుండగా, డిసెంబర్ 14వ తేదీన ఆయన పరిస్థితి విషమించిందని వార్తలు వచ్చాయి. దానితో యావదాంధ్ర దేశంలో నిరాహార వ్రతాలు, హర్తాళ్లు జరిగాయి. కృష్ణాజిల్లా గన్నవరంలో నా ఆధ్వర్యాన హర్తాళ్ జరుగుతున్నది. అది అన్ని రాజకీయ పార్టీలు – కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ప్రజా పార్టీ (ప్రకాశం గారిది), కృషి కార్ లోక్‌పార్టీ (ఆచార్య రంగాగారిది) పాల్గొంటున్నాయి.

పొట్టి శ్రీరాములు గారి ఆరోగ్యస్థితి విషయంగా వుందన్న వార్త రావడంతో రాజమండ్రి పర్యటనలో వున్న ప్రకాశం గారు ఆ రాత్రి విజయవాడలో మద్రిసు మెయిల్‌ను అందుకోడానికి హుటా హుటిని కారులో బయలుదేరారు. మేము ఆ రోజున అటు విజయవాడ నుంచి ఏలూరు వైపు, ఏలూరు నుంచి విజయవాడ వైపు వెళ్లే కారులను, బస్సులను, లారీలను ఆపి, వాటిలో ఎవరున్నా "నెహ్రూ వెంటనే ఆంధ్రరాష్ట్రం ఇవ్వాలి", "పొట్టి శ్రీరాములు గారి ప్రాణాలు కాపాడాలి" అంటూ నినాదాలు చేస్తే కాని, ఆ వాహనాలను కదలనివ్వడం లేదు!


అంతకు పూర్వం కొద్ది కాలం క్రితమే కొత్తగా వివాహమైన యువ సబ్ కలెక్టర్ శ్రీ టి. వేదాంతం (నూజివీడు) విజయవాడ నుంచి నూజివీడు వైపు కారులో సతీ సమేతంగా వెడుతున్నారు. మేము ఆయన కారు ఆపి, ముందు చెప్పిన నినాదాలు చేయవలసిందిగా కోరాము. మా మాట వినడం కొత్త భార్య ముందు తన అధికారానికి నామోషీగా తోచింది కాబోలు, ఆ యువ సబ్ కలెక్టర్ నినాదాలు చేయడానికి నిరాకరించారు! దానితో మేము కారు మరి ముందుకు వెళ్లడానికి వీలులేదని అడ్డంగా నిలబడ్డాము.

కోపోద్రిక్తుడైన ఆయన గన్నవరం విమానాశ్రయంలోని ఫోన్ వద్దకు వెళ్లి, మా పై ఫైరింగ్ ఆర్డర్ తెచ్చుకోమన్నాము! దానితో ఆయన మరింత ఆగ్రహంతో వచ్చిన దారినే వెనక్కి మళ్లీ గన్నవరం విమానాశ్రయానికి వెళ్లారు.

ఈ లోగా నా వెంట వున్న అన్ని పార్టీల మిత్రులు ఆయన నిజంగా తుపాకీ కాల్పుల ఉత్తరువు తీసుకు వస్తారేమోనని ఆందోళన పడ్డారు! అందులోను మధ్యాహ్న భోజనాల వేళ మించిపోతున్నది. భోజనాలు చేసి వద్దామని, నన్ను కూడా రమ్మన్నారు. తీరా సబ్ కలెక్టర్‌గారు ఫైరింగ్ ఆర్డర్ తీసుకువచ్చేసరికి, మేము భయపడి, పలాయనం చిత్తగించామని నవ్వుకోరూ! అందులోను నేను సైమన్ కమీషన్ రాక సందర్భంలో మద్రాసులో తెల్లవారి తుపాకీ గుండుకు గుండె చూపించిన తెలుగు వీరుడు "ఆంధ్రకేసరి" ప్రకాశంగారి శిష్యుడనయ్యె! నేను కూడా వెళ్లిపోతే ఎలా! ఆయన స్ఫూర్తి, సైమన్ కమిషన్ నాటి ఉదంతం ఆ క్షణాన నామదిలో మెరిశాయి. నేను మొండికేసి (అప్పటికి ఇంకా వివాహం కాలేదు లెండి!) ఆ గాంధి విగ్రహం వద్దనే నిలబడ్డాను – ఒక్కడినే! నా మిత్రుడు, నా వలెనే "ఆంధ్రకేసరి" వీరాభిమాని అయిన శ్రీ దాసరి పాపారావు మాత్రం నన్ను ఒంటరిగా వదలలేక, తాను నాతో వుండలేక, అక్కడికి కొంచెం దూరంలో ఉన్న మామిడి చెట్టు నీడలో నిలబడి, "కుటుంబరావు గారూ! రండి! వెడదాం!" అంటూ కేకలు వేస్తున్నారు!

ఇంతలో సబ్ కలెక్టర్ శ్రీ తాడేపల్లి వేదాంతం కారులో రానేవచ్చారు. అక్కడ ఎవ్వరూ లేకపోవడం చూచి, కారును వేగంగా నూజివీడు పోనిద్దామనుకున్నారు. నేను కారు నెంబరు చూసి, అడ్డంగా నిలబడ్డాను.

# మామంచి కేసీఆర్



**రావా ప్రతినిధి, రాజధాని :** రాజధాని అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. అయితే ప్రధాని నరేంద్రమోడీ, ఇతర కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రి ఎవ్వరూ ఏ సహాయ సహకారాల గురించి మాట్లాడకపోవడం ఆంధ్ర ప్రజలను చాలా బాధ పెట్టిన అంశం. కాని సాటి తెలుగు ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ మాత్రం మాటలే కాకుండా మూటలు కూడా ఇద్దామనుకొన్నారట అయితే ప్రధానే ఏ హామీ ఇవ్వకుండా ఉత్తిత్తు ప్రసంగంతో ముగించేసరికి ముఖ్యమంత్రిగా 200 కోట్ల రూపాయలను ప్రకటించడం బావుండదని, నా సహాయ సహకారాలు మీకు ఉంటాయ్ అని చెప్పారట. అసలు చంద్రబాబునాయుడు ఇంటికెళ్లి పిలవడంతో వెళ్లకపోతే బావుండదని, తన మంత్రులను వెళ్లమన్నారట. అయితే వారేమో మీరు వెళితేనే బావుంటుంది, మనం ఏదైనా ప్రకటిస్తే మరీ బావుంటుంది అన్నారట. దాంతో ఆంధ్రవాళ్లకోసం ఆమొత్తాన్ని అందచేద్దామనుకుంటే ప్రధానే గుప్పెడు మట్టి, చెంబుడు నీళ్లతో సరిపెట్టేసరికి ఆయన మాట్లాడకుండా వెళ్లిపోయారని మీడియావాళ్లే చెప్పారు. ఆయనంటే గిట్టని వాళ్లు మాత్రం గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని అక్కడ ఉన్న ఆంధ్రాజనం ఓట్లు కొట్టేయడానికే ఈ వ్యవహారం అంటున్నారు.

# ఆకాశంలో నిత్య జీవిత అవసరాలు

(మొదటి పేజీ తరువాయి)

పైగా ప్రజలు ఉన్న దేశంలో నిత్యజీవితావసర వస్తువుల లభ్యత, ధరల నియంత్రణ అవసరం. కానీ ఈ విషయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పాత్ర సంతృప్తికరంగా లేదు. ప్రభుత్వం, మార్కెట్ వర్గాలు చెప్పే కారణాలు కూడా సహేతుంగా లేవు. వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులు భారీగా ఉన్నప్పుడు వాటిని నిల్వ చేసే సౌకర్యం లేనందున విదేశాలకు మార్కెట్ చేసే అవకాశం లేనందున పంటలు వృధా అయిపోతున్నాయి. వీటిని నిల్వ చేయడానికి అవసరమైన గిడ్డంగులు లేవు. వాటి నిర్మాణం భారీ పెట్టుబడులతో కూడుకున్నది అయినందున ఈ పరిస్థితి వచ్చిందంటున్నారు.

గిడ్డంగుల నిర్మాణానికి బహుళ జాతి సంస్థలు భారీ పెట్టుబడులు పెట్టగలవు కనుక వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకోసం వారికి చిన్న వెసులుబాటు కల్పించారు. భారీస్థాయిలో సూపర్‌మార్కెట్లు నెలకొల్పడానికి విదేశీ సంస్థలకు తలుపులు తెరిచారు. ఈ మార్కెట్లో బహుళ జాతి సంస్థ ప్రవేశం లక్షల సంఖ్యలో ఉన్న దేశీయ చిల్లర దుకాణాల మనుగడపై ప్రభావం చూపుతుందనే విమర్శలు వచ్చాయి. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఈ రంగంలో బహుళజాతి ప్రవేశాన్ని ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న ఎన్‌డీఏ గట్టిగా విమర్శించింది. కానీ అప్పట్లో ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు. భారీస్థాయి సూపర్‌బజారులు నగరాలకు మాత్రమే పరిమితమవుతాయి కనుక గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే చిల్లర దుకాణాలపై ఎటువంటి ప్రభావం ఉండదన్నారు. అయినా అప్పట్లో ఎన్‌డీఏ దీనిని వ్యతిరేకించింది. ఇప్పుడు మాత్రం అదే బాటలో వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లుగా కనపడుతోంది.

ఈ వాదోపవాదాల కారణమో మరేమో కానీ కేంద్ర స్థాయిలో రాష్ట్రస్థాయిలో పౌరసరఫరాల విభాగం పని మందగించింది. అసలు పౌరసరఫరాల విభాగం ఉందా లేదా అనే పరిస్థితిలో ఉన్నాయి. రాష్ట్రాల్లో మాత్రం సబ్సిడీ ధరకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న వస్తువులను పంపిణీ చేసే బాధ్యతను పైరసరఫరాల సంస్థ చూస్తోంది.

ధరల పెరుగుదలతో గానీ, లభ్యతతో గానీ పౌరసరఫరాల సంస్థకు ఏ సంబంధం లేదు. కొన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి(ఉదాహరణకు ఉల్లి, ప్రస్తుతం పప్పుదినుసులు)నప్పుడు మాత్రం వ్యాపారులపై దాడులు చేయడం పెరిగిన ధరలు కొంత తగ్గించి వినియోగదారులకు కొన్ని రోజులు సరఫరా చేయడంతో సరిపుచ్చుకుంటున్నది. పౌరసరఫరాల శాఖ ప్రధాన విధుల్లో వినియోగదారుల రక్షణ ఒకప్పుడు ప్రధానంగా ఉండేది. కానీ ఇప్పుడు వినియోగదారుల అనేవాడు ఉన్నాడని ఎవరూ ఆలోచిస్తున్నట్లు కనిపించదు. ఆహార ధాన్యాలు,పప్పు దినుసులు పరిస్థితి ఇలా ఉండగా, కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. వాటి లభ్యత కూడా అంతంతమాత్రంగా ఉంది. వర్షాభావ పరిస్థితులే దీనికికారణమనడం సమంజసం కాదు. నీటి కొరత ఉన్నా ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ వహించకపోవడం ఈ పరిస్థితికి కారణం. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉన్న మాట వాస్తవమే అయినా ఆలస్యంగా పడిన వర్షాలు నీటి కొరతను కొంతవరకు తగ్గించాయి. ఇందువల్ల నీటికొరత, కూరగాయల పెంపకానికి అవరోధమని చెప్పడం సహేతుకం కాదు.

నగరాలలో తరచూ కూరగాయల ధరలు సమస్యగా మారుతున్నాయి. ఇందుకు కారణం నగరాల అవసరాలకు సరిపడిన విధంగా కూరగాయల ఉత్పత్తికి చర్యలు తీసుకోకపోవడం ఒక కారణం. ప్రభుత్వం మాత్రం కొరతపై అలజడి వచ్చినప్పుడు మాత్రమే కంటి తుడుపుగా కొన్ని చర్యలు తీసుకుంటోంది. పట్టణ ప్రాంతాల్లో పెరిగిపోతున్న బహుళ అంతస్తుల భవనాల్లో కూడా కొన్ని రకాల కూరలను పండించే మార్గాలు వచ్చాయి. మన దేశంలోనికొన్ని నగరాల్లో ఈ పద్ధతుల్లో కూరగాయలు పండిస్తున్నారు.


ఈ పద్ధతులను అధ్యయనం చేసి ప్రజల్లో అవగాహన కల్పించగలిగితే చీటికీ మాటికీ కూరగాయల ధరల పెరుగుదల, లభ్యత వంటి సమస్యలు ఉండవు. ప్రభుత్వాలే కాక తరచూ ఇబ్బందులు పడుతున్న ప్రజలు కూడా ఈ విషయంపై దృష్టి సారించాలి.

మాకు ఎన్నికలకు నిధులు ఇస్తే చాలు.. మీరేం చేసినా పట్టించుకోము అనే ధోరణి రాజకీయ పార్టీలలో ఉండడమే ధరలపై ప్రభుత్వానికి ఎటువంటి అజమాయిషీ లేకపోవడానికి కారణం అనే విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి. ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రజల విమర్శలు నిజమే అని స్పష్టమవుతుంది.



రాజధాని శంకుస్థాపన కోసం రైతుల పొలాల నుంచి రాత్రికి రాత్రే పోలీసు బలగాలతో ఏర్పాటు చేసిన రోడ్డును పగులగొట్టి, దున్ని పొలాల్లో పంటలు వేసుకుంటున్న దృశ్యం.

## భూ సమస్యల పరిష్కారానికే 'మీ ఇంటికి-మీ భూమి'



చంద్రబాబు

**రావా ప్రతినిధి :** రాష్ట్రంలోని రైతుల, ప్రజల భూ సమస్యలు పరిష్కరించడానికే 'మీ ఇంటికి–మీ భూమి' కార్యక్రమాన్ని తీసుకు వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో ఆదివారం 'మీ ఇంటికి– మీ భూమి' రెండవ విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో పరిష్కారం కాని భూ సమస్యల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రెండు వారాల్లో సమస్యలను పరిష్కరించి లబ్దిదారులకు న్యాయం చేయాలని సూచించారు. లబ్దిదారులనుపదే పదే వీఆర్‌ఓ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు లంచం అడుగుతున్నారని కొంతమంది లబ్దిదారులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన తక్షణమే స్పందించారు. లంచం అడిగిన అధికారులపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్‌ను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎటువంటి అవినీతి చోటు చేసుకోకుండా ప్రజలకు చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని అవకతవకలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఏ స్థాయిలో కూడా అవినీతి జరగకుండా చూస్తామన్నారు. ప్రజలు కూడా లంచాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. లబ్దిదారుల ఇంటికే పింఛను ప్రక్రియను చేపట్టామని చెప్పారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు రూ.24 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేసినట్లు చెప్పారు. నూతన రాజధాని అమరావతి నిర్మాణానికి 29 గ్రామాలకు చెందిన 24 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూములను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వానికి ఇచ్చారని, వారి సహకారంతోనే అందమైన రాజధాని రూపు దిద్దుకోనున్నదని చెప్పారు. కాగా మీ ఇంటికి– మీ భూమి కార్యక్రమంపై ఇన్‌ఛార&ఎజ కలెక్టర్ శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రావెల కిషోర్ బాబు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ షేక్ జానీ మూన్, గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్, శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, ఎ.ఎస్. రామకృష్ణ, పొన్నూరు, పెదకూరపాడు, వినుకొండ శాసన సభ్యులు ధూళిపాళ నరేంద్ర కుమార్, కొమ్మాలపాటి శ్రీధర్, జి.వి.ఎస్.ఆర్.ఆంజనేయులు, తెనాలి ఆర్‌డీఓ జి. నరసింహం, పొన్నూరు తహసీల్దార్ రమణ నాయక్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గన్నారు,

## సింగపూర్ సంస్థలా.....హవ్వ...

(మొదటి పేజీ తరువాయి)

రాజధాని ప్రవేశం ఉండదని భయపడుతున్నట్లు ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ పేర్కొంది. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే రాజధాని నిర్మాణాలు జరగాలని అందుకు ప్రతిపక్షాల మద్దతుకూడా అవసరమని వారన్నారు. రాజధానిలో పరిపాలనా విభాగం మాత్రమే ఉండాలని రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం మిగతానిర్మాణాలను వికేంద్రీకరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాజధాని ప్రాంతంనుంచి మొట్టమొదటిగా వెలువడుతున్న రాజధాని వార్తలు ఎడిటర్ పటాన్‌ఖాన్, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీవీఆర్ కృష్ణంరాజు, హైకోర్టు సీనియర్ న్యాయవాది డీఎస్ఎన్‌వీ ప్రసాదబాబు తదితరులు ఉన్నారు.

**క్లాసిఫైడ్స్**

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.

**దాదా : 9441754056, రాయపూడి**
**ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు**
**సాంబశివరావు: 9866444278, విజయవాడ.**
**ఎస్. రామోహనరావు : 8801933160, మందడం.**
**వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.**

**దారా మెడికల్ ఫాన్సీ స్టోర్స్ & జిరాక్స్ తీయబడును**
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

# అమరావతి నిర్మాణం అత్యాశే..

**రాజధాని నిర్మాణ ప్రాంతాన్ని నిర్ణయించే ముందు తప్పనిసరిగా జరపాల్సిన పర్యావరణ మదింపు జరపలేదని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) అభ్యంతరం వ్యక్తంచేసినా బేఖాతరు చేస్తూ ముందుకు సాగుతున్నారని ఆక్షేపించింది.**

## బీబీసీ కథనం

భారతదేశం గర్వపడేలా, ప్రపంచం అసూయపడేలా రాజధాని నిర్మిస్తామంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ ఛానల్ తన వెబ్‌సైట్‌లో కథనంప్రచురించింది. రాజధాని నిర్మాణ ప్రాంతాన్ని నిర్ణయించే ముందు తప్పని సరిగా జరపాల్సిన పర్యావరణ మదింపు జరప లేదని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) అభ్యం తరం వ్యక్తంచేసినా బేఖాతరు చేస్తూ ముందుకు సాగుతున్నారని ఆక్షేపించింది. అమరావతి నిర్మా ణానికి ఈనెల 22న నరేంద్రమోడీ శంకుస్థాపన చేయగా 24న బీబీసీ కథనం ప్రచురించింది.

***సింగపూర్‌కంటే పదిరెట్లు అమరావతి పెద్దది***

రాష్ట్రవిభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణం చేసుకోవల్సిన అవసరం ఏర్పడింది. అయితే నూతన రాజధాని అమరావతి కోసం చేసిన ప్రణాళిక అత్యాశాపూరితంగా ఉన్నా యని బీబీసీ పేర్కొంది. రాజధానినిర్మాణం కోసం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భూసేకరరణకు బదులుగా వివాదాస్పదంగా భూసమీకరణ చేపట్టారని, రానున్న పదేళ్లలో 7,500 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో దేశంలోని అత్యుత్తమ రాజధాని నిర్మిస్తామని,అందుకోసం సింగపూర్ సహాయం తీసుకుంటామన్నారు. అయితే రాజధాని నిర్మాణానికి సహాయం చేస్తుందంటున్న సింగపూర్ నగరంకంటే అమరావతిపదిరెట్లు పెద్దదనే విషయం గుర్తించాలని కథనంలో ప్రస్తావించారు. రాజధాని నిర్మాణాన్ని చాలామంది సవాలుగా భావిస్తే, తానొక మంచి అవకాశంగా భావించానని ముఖ్యమంత్రి చెప్పినప్పటికీ అయన అనుసరిస్తున్న చర్యలపై చాలామంది అసంతృప్తిగా ఉన్నారని బీబీసీ తెలిపింది.

**రైతులు స్వచ్ఛందంగా భూమిలిచ్చారనడం అబద్ధం**

**రైతుల ఆగ్రహం**


అమరావతిపేరుతో తమ జీవితకాలంలో ఆడుకుంటున్నారని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారని బీబీసీ కథనంలో స్పష్టంగా పేర్కొంది. 'చంద్ర బాబు మాజీవితాలను పణంగా పెట్టి కార్పొరేట్లకు, వ్యాపారవేత్తలకు మేలు చేయాలనుకుంటున్నారనిచూస్తున్నారని వారు చెబుతున్నారని బీబీసీ వ్యాఖ్యానించింది. ఏడాదికి మూడు పంటలు పండే పచ్చని వ్యవసాయ భూములను బలవంతంగా లాక్కుంటున్నారని బీబీసీ పేర్కొంది. ముఖ్యమంత్రి తన వైఖరితో కొందరికి మేలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని రైతు నాయకుడు మల్లెల హరీంధ్రనాధ్ చౌదరి తీవ్రంగా దుయ్యబట్టారు. అంతే కాకుండా రైతులనుంచి బలవంతంగా భూములు లాక్కునేందుకు ప్రభుత్వం పోలీసు బలగాలను ప్రయోగిస్తోందని ఆయన ఆరోపించారు. భూములిచ్చేలా తమపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని పలువురు రైతులు కూడా పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో ప్రదర్శనలు నిర్వహించకూడదంటూ ఆంక్షలు విధించి ప్రభుత్వం దమనకాండ సాగిస్తోందనిన వారు ఆరోపించారు. అయితే రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని, కొందరు అభివృద్ధి నిరోధకులు రాజకీయ కారణాలతో విమర్శిస్తున్నారని ముఖ్యమంత్రి కొట్టివేసినట్లు బీబీసీ పేర్కొంది.

**పర్యావరణ పరిరక్షణ హుష్‌కాకి...**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భారీ స్థాయిలో తలపెట్టిన అమరావతి నగర నిర్మాణం పర్యావరణ పాలిట పెనువిపత్తుగా మారుతుందని పరావరణ వేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నట్లు బీబీసీ కథనంలో పేర్కొంది. ఇంత భారీస్థాయిలో నిర్మాణాలు తలపెట్టి, పర్యావరణ పరంగా తీసుకోవాల్సిన ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదని పర్యావరణవేత్తలు తెలిపారు. రాజధాని పరిసర ప్రాంతోల్లోని 20వేల హెక్టార్ల అటవీ భూమిని డీనోటిఫై చేయాలని చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడంవల్ల వారు మరింత ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కేంద్రం అందుకు అనుమతిస్తే రాష్ట్ర ప్రభుత్వం రానున్న కొద్ది నెలల్లో కోటికి పైగా వృక్షాలను నరికివేస్తుందని, ఇది పర్యావరణం పాలిట శాపంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం తాము తీసుకున్న భూమికి రెట్టింపు అంటే 40 వేల హెక్టార్లలో అడవులను పెంచాల్సి ఉంటుంది. అలాగే తాము నరికిన చెట్లకు రెట్టింపు స్థాయిలో వృక్షాలను పెంచాలి లేదంటే అటవీ పరిరక్షణ చట్టాన్ని అతిక్రమించడమే నని పేరు చెప్పటానికి ఇష్టపడని ఒక అటవీ అధికారి చెప్పారు. అడవులను నరికి మొక్కలను వృక్షాలుగా పెంచాలంటే దశాబ్దాలుపడుతుంది. అలాగే అడవుల్లోని జీవవైవిధ్యాన్ని నాశనం చేసి, టేకు, యూకలిప్టస్, వేప, ఎర్రచందనం లాంటి మొక్కలను నాటుతారు. అప్పుడు అడవులను నమ్ముకుని జీవించే జంతువులు , పక్షులు, కీటకాల పరిస్థితి ఏంటని? నీటివనరులు చిన్నచిన్నచెట్లు , మొక్కలు ఎలా బతుకుతాయి ? అని ఆ అధికారి ప్రశ్నించారు..

మేము అమరావతికి నిర్మాణానికి వ్యతిరేకంకాదు. కానీ అందుకోసం అనుసరిస్తున్న అన్యాయ మార్గానికి వ్యతిరేకం, ఇది ప్రజారాజధాని కాదు... కాంట్రాక్టర్ల రాజధాని, అని ప్రజారాజధానికాదు, కాంట్రాక్టర్ల రాజధాని, అని ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించినట్లు బీబీసీ కథనంలో పేర్కొంది.

## పేదలకు, రోగులకు బాబు వరాలు



**రావా ప్రతినిధి, విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి విజ్ఞాపనలు స్వీకరించడమే కాకుండా అనేక మందికి ప్రభుత్వ పరమైన సాయాన్ని మంజూ రు చేశారు. సుమారు రెండు గంటల పాటు ముఖ్యమంత్రి ప్రజల నుండి విజ్ఞాపన ప్రతాలు స్వీకరించారు. కొన్నింటిపై అక్కడికక్కడే స్పం దించి సాయాన్ని కూడా ప్రకటించారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు రోగులకు వైద్య పరీక్షల నిమిత్తం ఆర్థిక సాయాన్ని అందజేశారు. అంతేకాక పేదరికంలో మగ్గుతున్న ఒక యువతికి పక్కా గృహాన్ని కూడా మంజూరు చేశారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రోగులకు ఏమాత్రం ఆలస్యం లేకుండా వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయాన్ని మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్య మంత్రి తెలిపారు. అంతేగాక ఆయన తన కార్యాలయ విస్తరణ పనులను కూడా స్వయంగా పర్యవేక్షించారు. అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. అలాగే ఆర్థిక శాఖపై సమీక్ష నిర్వహించారు. ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

### బోయ కుటుంబాల ఆర్థికాభివృద్ధి

## ప్రభుత్వం కట్టుబడి ఉంది



మంత్రి రవీంద్ర

**రావా ప్రతినిధి, విజయవాడ :** రాష్ట్రంలోని బోయ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖమంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. ఆదికవి, రామాయణ మహా కావ్య రచయిత వాల్మీకి జయంతి ఉత్సవాలు మంగళవారం రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గని ప్రసంగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వెనకబడిన తరగతుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. వారి అభ్యున్నతికి, సంక్షేమానికి ప్రభుత్వం ఉప ప్రణాళిక కింద రూ.6,320 కోట్లు కేటాయించిందన్నారు. త్వరలో జరుగబోయే బడ్జెట్ సమావేశాల్లో బిసి ఉప ప్రణాళికకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బోయ కులస్తులను షెడ్యూల్డ్ తెగలలో చేర్చాలనే నిర్ణయానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఇందుకు సంబంధించి ఉన్నతాధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు జిల్లాల్లో బోయ కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. చెక్కుచెదరని మానవ సంబంధాలు కలిగిన భారత దేశానికి పునాది మహర్షి వాల్మీకి అని మంత్రి రవీంద్ర అన్నారు. వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శకం కావాలని అన్నారు. ప్రపంచానికి మానవ సంబంధాలను తెలియజెప్పిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు.

## ప్రతిపక్ష నేతగా జగన్ ఉండడం దురదృష్టకరం



మంత్రి పుల్లారావు

**రావా ప్రతినిధి, గుంటూరు :** జగన్ వంటి వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌కు ప్రతిపక్ష నేతగా ఉండడం దురదృష్టకరమని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం నారాయణపురం ఆర్ అండ్ బి బంగ్లాలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇస్తున్న రైతులను రెచ్చగొాడు తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిని భావితరాలకు వారసత్వంగా అందిస్తామని చెప్పారు. ఢిల్లీ గల్లీలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన ఘనత కాంగ్రెస్‌దేనని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు మట్టి సత్యాగ్రహం చేపట్టడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం చేసిన తల్లి, పిల్ల కాంగ్రెస్‌లు నేడు ప్రత్యేకహోదాపై మాట్లాడడం దురదృష్టకరమని చెప్పారు. సమావేశంలో నాయకులు నాగేశ్వరరావు, నవకుమార్, వెంకట్రామయ్య తదితరులు పాల్గన్నారు.

### రైలులో తరలిస్తున్న

## 20కిలోల బంగారం పట్టివేత

**రావా ప్రతినిధి, విజయవాడ :** రైలులో తరలిస్తున్న 20కిలోల బంగారాన్ని విజయవాడ రైల్వే స్టేషన్‌లో పోలీసులు పట్టుకున్నారు. చెన్నై నుంచి ఢిల్లీ వెళ్తున్న జిటి ఎక్స్‌ప్రెస్‌లో సోమవారం తెల్లవారు జామున రైల్వే పోలీసులు విజయవాడ రైల్వేస్టేషన్‌లో సోదాలు నిర్వహించగా ఈ బంగారం కనిపించింది. అయితే ఈ బంగారానికి సంబంధించి ఎటువంటి బిల్లులు లేకపోవడంతో పోలీసులు దానిని స్వాధీనపర్చుకున్నారు. ఈ బంగారాన్ని తీసుకెళ్తున్న ముగ్గురు తమిళనాడు వ్యాపారులను కూడా అదుపులోకి తీసుకున్నారు. బంగారం విలువ దాదాపు నాలుగు కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేశారు. అన్ని కోణాల నుండి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్పీ దామోదర్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

### కేంద్ర పథకాలను

## ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బీజేపీ

**రావా ప్రతినిధి, గుంటూరు :** రాష్ట్రాభివృద్ధికి కేంద్రప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్లనందుకే నిరసనలు వెల్లువెత్తుతున్నాయని బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పూర్ణచంద్రరావు ఇంట్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర సాయం మూలంగానే టిడిపి ప్రభుత్వం రైతు రుణమాఫీని చేయగలిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఎంతో చేయూతనిస్తోందని అయితే ప్రభుత్వం మీడియా కలిసి వీటిని ప్రజల్లోకి వెళ్లకుండా కుట్రలు పన్నుతున్నామని విమర్శించారు. కేంద్ర పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నామని మండిపడ్డారు. ప్రత్యేకహోదా కంటే ఎక్కువగానే రాష్ట్ర ప్రభుత్వానికి సాయం అందిస్తున్నారని చెప్పారు. ఏపీకి ప్రత్యేకహోదా ఉంటే అభివృద్ధిలో దేశంలో రెండోస్థానంలో నిలుపుతామని టిడిపి నాయకులు చెబుతున్నారని అయితే ఎన్నో సంవత్సరాలుగా ప్రత్యేకహోదా ఉన్న సిక్కిం, అస్సాంలు ఎందుకు రెండోస్థానానికి రాలేకపోతున్నామని ప్రశ్నించారు. ఎల్ఈడి బల్బుల తయారీ పరిశ్రమను రాష్ట్రంలో నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. దశల వారీగా వేలాది కోట్ల రూపాయల నిధులు రాష్ట్రానికి ఇచ్చారని అయితే వాటిని సక్రమంగా వినియోగించడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాజధాని శంకుస్థాపనకు వచ్చిన ప్రధానిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గన్నారు.

## సదుపాయాలు కల్పిస్తే వస్తాం

### సచివాలయ ఉద్యోగుల్లో అసంతృప్తి

**రానా ప్రతినిధి, రాజధాని :** సచివాలయం సమావేశం నిర్వహించారు. ఫలానా భవనంలో సచివాలయ కార్యాలయం ఉంటుందని ఇప్పటివరకు ప్రభుత్వం స్పష్టం చేయలేదని, సచివాలయ ఉద్యోగులను అందరినీఒకేసారి తరలించవలసి ఉంటుందని, అన్నిశాఖలు ఒకే భవనంలో పనిచేసేలా ఏర్పాటు చేస్తే తాము వెళ్లటానికి సిద్ధమని, ఉద్యోగులు చెబుతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు, మంత్రులు తదితరులును రాజధానిలో నివాస వసతి కల్పిస్తున్నారని తమ వసతి విషయం పట్టించుకోవడంలేదని సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఏం గాని, ఉన్నతాధికారులు గానీ ఉద్యోగులు వెళ్లటం లేదనే నిందలు మోపడం బాధ కలిగిస్తుందని, తాము వెళ్లటానికి సిద్ధంగా ఉన్నామని, కానీ కార్యలయాలు ఎక్కడో చెప్పకుండా , ఎక్కడ పనిచేయాలో తెలియడం లేదని, పలువురు ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిదానికి ఉద్యోగుల మీద నెపం వేయడం ప్రభుత్వానికి అలవాటైందని వారు ఆరోపిస్తున్నారు. మేము రాజధానికి వెళ్లటానికి రెఢీగా ఉన్నాం...అని వారు తెలిపారు.

### హోదాపై

## అవగాహన కల్పించడంలో విఫలం

## బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**రానా ప్రతినిధి, రాజధాని :** ప్రత్యేక హోదా విషయంలో రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించడంలోముఖ్యమంత్రి, మంత్రులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఏపీలోని 13 జిల్లాలో అభివృద్ధి జరగాలని, ఏ ఒక్క ప్రాంతానికీ పరిమితం కారాదని సోమువీర్రాజు తెలిపారు. ఇటీవల హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. మోదీ ప్రభుత్వం నూతన రాష్ట్రమైన ఏపీకి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. పెట్టుబడుల ఆకర్షణ అంశంలోఏపీ రెండో స్థానంలో ఉండగా గుజరాత్ మొదటిస్థానంలోఉందన్నారు. మోదీరాగానే పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరాజరుగుతోందన్నారు. విద్యుత్ సంస్కరణలకోసం తీసుకొచ్చేందుకు రూ . 24వేల కోట్లతోఎన్‌టీపీసీ ద్వారా విశాఖలో విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసోందన్నారు. విశాఖ, రాయలసీమ, ప్రాంతాల్లో రూ.6వేల కోట్లతోసోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు చర్యలు చేపడుతొంది. రాష్ట్రంలో విద్యుత్‌సరఫరా మెరుగుయ్యాక సుమారు 6 లక్షలమంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చారన్నారు. విభజన బిల్లులో అంశాలన్నీ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు.

టీడీపీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది..

రాష్ట్రానికి కేంద్రం ఎంతో మేలు చేస్తుండగాముఖ్యమంత్రి చంద్రబాబు అవన్నీ తానే చేసినట్లు చెప్పుకోవడం బాధాకరమని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలిపారు. చిన్నారులకు టీకాలు అందించే నేపథ్యంలో తెలంగాణలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రాలున్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేయగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానికి సముచిత స్థానం ఇవ్వకపోవడాన్ని ఖండించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తామే రాష్ట్రంలో ప్రచారం చేసుకోవాలని సంకల్పించామన్నారు.

## కేంద్రం పరిశీలనలో ప్రత్యేకహోదా

### ఉపముఖ్యమంత్రి కేఈ



**రావా ప్రతినిధి, విజయవాడ :** ప్రత్యేకహోదాపై కేంద్రం సానుకూలంగానే ఉందని, ఈ విషయంలో ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి కోరారు. ప్రత్యేకహోదా అంశాన్ని నీతి అయోగ్ పరిశీలిస్తోందని, ఆ నివేదిక వచ్చాక ఈ విషయంలో స్పష్టత రాగలదని ఆయన సోమవారం మచిలీపట్నంలో విలేకరులకు తెలిపారు. ప్రత్యేకహోదా ఇవ్వడానికి సాంకేతిక అంశాలు అడ్డుగా ఉన్నందున వాటన్నింటిని సరిదిద్దడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అందువల్లే జాప్యం జరుగుతోందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు బూతద్దంలో చూపి రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ప్రత్యేకహోదాపై మాట్లాడే హక్కు వైసిపికి కానీ, ఇటు కాంగ్రెస్‌కు కానీ లేదన్నారు. పునర్విభజన చట్టంలో ప్రత్యేకహోదా అంశాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే చేర్చలేదని ఆయన గుర్తు చేశారు. ఇక రాష్ట్ర విభజనకు తెరవెనక మార్గం సుగమం చేసిన జగన్ ప్రత్యేకహోదా గురించి అప్పట్లో మాట్లాడలేదన్నారు. ఇప్పుడు ఈ రెండు పార్టీలు ప్రత్యేకహోదాపై పోరాటాలు చేయడం విచిత్రంగా ఉందన్నారు. ఇక వామపక్షాలకు ఏదో ఒక అంశం ఉండాలి కాబట్టి ప్రత్యేకహోదాపై ఉద్యమాలు చేస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం రాజీలేని పోరు సాగిస్తుందని ఎవరికి దాసోహం అనే ప్రసక్తి లేదని ఉపముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. అసలు జగన్‌కు ప్రజా సమస్యలు పట్టవని, ఎవరైనా చనిపోతే దానిని రాజకీయం చేద్దామని జగన్ చూస్తుంటారని కేఈ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు అన్ని విషయాలు తెలుసునని, వారు ఎవరి మాయమాటలకు మోసపోరని కృష్ణమూర్తి చెప్పారు. సోమవారం ఆయన మచిలీపట్నం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గన్నారు. మచిలీపట్నం ఎంపి నారాయణ ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## ఏం తింటారు ?

### రామన్ మెగసెసె అవార్డు గ్రహీత



**రానా ప్రతినిధి, రాజధాని :** రాజధానిని అత్యద్భుతంగా నిర్మించవచ్చు కానీ, సిరులు కురిపించే ఆ పంటభూములు పోతే ఏంతింటారు, అని రామన్ మెగసెసె అవార్డు గ్రహీత, పర్యావరణ వేత్త మహేష్ చంద్ర మెహతా ప్రశ్నించారు. రాజధానికి 30 వేల ఎకరాల భూమి అవసరం లేదని, కేవలం 5 వేల ఎకరాల్లో అఅద్భుతమైన కట్టడాలు నిర్మించవచ్చని పేర్కొన్నారు. థాయ్‌లాండ్, మలేసియా, సింగపూర్, వంటి ఏన్నో దేశాలు తక్కువ స్థలంలో సుందరమైన నగారాలను అభివృద్ధి చేసుకున్నారని గుర్తు చేశారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్, క్వారీల నుంచి వెలువడే దుమ్ము, ధూళి వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతారని, ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. దేశంలో అనేక సమస్యలు వేళ్లూనుకుపోయాయని, వాటిపై పరిశోధనాత్మక వ్యాసాలు రాయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. పర్యావరణ సమస్యలను రూపుమాపి ముందు తరాలకు మంచి పర్యావరణాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.

# భూసమీకరణలో మంత్రుల చేతివాటం

### ముఖ్యమంత్రి విచారణ జరపాలి : బాబూరావు

**రావా ప్రతినిధి, విజయవాడ :** రాజధాని భూసమీకరణ వ్యవహారంలో కీలక పాత్ర పోషిస్తున్న ఒకమంత్రి అనుచరులు భూముల కొనుగోళ్ల వ్యవహారంలో ముందువరుసలో ఉండి ఎక్కువ భూములను కొన్నారు. పట్టాధరల భూములతో పోలిస్తే 70 శాతం తక్కువ ధరకు వాటిని కాజేశారు. ఏళ్లతరబడి ఈ భూములను పేదరైతులు సాగుబడిచేసుకుంటున్నారు. భూసమీకరణలో భాగంగా ఈ భూములకు 9.3 పత్రాలను అందించారు. ప్రజారాజధాని నిర్మిస్తున్నట్టు ప్రభుత్వం గొప్పలు చెబుతుందని, నిజానికి ఇక్కడ జరిగే భూముల కొనుగోలుపై విచరారణ జరిపిస్తే మంత్రులో దోషులుగా తేలుతారని సీపీఎం సమన్వయ కమిటి కన్వీనర్ సీహెచ్ బాబూరావు ఆరోపించారు. ప్రభుత్వతీరుతో దళితులు, పేదరైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పేదరైతుల భయాన్ని అలుసుగా తీసుకొని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున భూములు కారుచౌకగా కొనుగోలు చేశారని ఆరోపించారు. రాజధాని ప్రాంతంతో రెండువేల ఎకరాల అసైన్డ్ భూములు, 2,100 ఎకరాల లంకభూములు ఉన్నాయన్నారు. వాటిని సాగుచేస్తున్న దళితులు, పేదరైతులు ప్యాకేజీ ప్రకటనలోను ప్రభుత్వం దగాచేసిందని మండి పడ్డారు. అసైన్డ్ భూములకు మెట్ట, జరీబు భూములకంటే తక్కువ ప్యాకేజీ ఇవ్వడంతో దాదాపు 6.75 లక్షల చదరపు గజాల స్థలాన్ని వారు కోల్పోయారని దాంతో ఆర్థికంగా రూ. 3.375 కోట్ల మేర ఆర్థికంగా నష్టపోయారని ఆయన వివరించారు. లంకభూములకు ప్యాకేజీ ప్రకటించకపోవడాన్ని అవకాశంగా మలుచుకున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు టీడీపీ నేతలు ఎకరం రూ.16 లక్షలనుంచి 40 లక్షల్లోపు చెల్లించి రెండువేల ఎకరాలనభూములను (అసైన్డ్ భూములు 800 ఎకరాలు, లంకభూములు 1,200 ఎకరాలు) కారుచౌకగా కొనుగోలు చేశారని బాబూరావు ఆరోపించారు.



వచ్చిన రేటుకు అమ్ముకున్న పేదరైతులు మార్కెట్ ధర ప్రకారం ఎకరానికి సుమారు కోటిరూపాయలవరకు నష్టపోయారు. ఆమేరకు మొత్తం రెండువేల ఎకరాలకు రెండువేల కోట్ల రూపాయలు నష్టపో యారని వివరించారు. ఇప్పుడు తీరుబడిగా స్పందించిన చంద్రబాబు అసైన్డ్ భూములు, లంకభూములు కొంటే జైలుకు పంపుతాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అదే జరిగితే ప్రభుత్వంలోని మంత్రులు, ప్రజాప్రతినిధుల జైలుక వెళ్లవలసి ఉంటుందన్నారు. సీఏంకు చిత్త శుద్దివుంటే అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన వారిపై విచారణ జరిపించి కారుచౌకగా కొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాబూరావు డిమాండ్ చేశారు.

# ఆర్‌ఎస్‌ఎస్ డైరెక్షన్.. మోడీ యాక్షన్



**రావా ప్రతినిధి :** ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలకు కేంద్రప్రభుత్వాన్ని రాజకీయంగా ఎదుర్కొనే శక్తి ఏ పార్టీలకు లేకపోయినా..మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను భారతదేశ సమాజంలో ప్రతీ ఒక్కరూ చూస్తున్నారనే చెప్పాలి. మొన్న దాద్రీ ఘటన, నిన్న దళిత కుటుంబం సజీవ దహనం ఘటనలతో సమాజంపై దృష్టి పెట్టి ఎన్నో సమకాలిన ఘటనలను పుస్తకాల రూపంలో రాసిన రచయతలకు తీవ్రంగా మనసు నొచ్చుకుంది. దీంతో నెహ్రూ మేనకోడలి నుంచి నిన్నటి పాకిస్థాన్ మాజీ మంత్రి కసూర్ వరకూ ఇలా అందరూ మోడీ ప్రభుత్వాన్ని నిందించిన వారే. జరిగిన ఘటనలతో ప్రభుత్వాన్ని బాధ్యత చేయకపోయినప్పటికి పలువురు సాహితీ వేత్తలు తాము కేంద్రం నుంచి పొందిన అవార్డులను ఇచ్చి కేంద్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారు. అప్పుడే బీజేపీ ప్రభుత్వాన్ని దాన్ని మాతృ సంస్థ నడిపిస్తోందని బాహాటంగా విమర్శించిన సంస్థలు ఒక్కొక్కటీ పుట్టుకొచ్చాయి. ఇపుడు ఏకంగా ఆ ఆరోపణల పరంపరను సాహితీ వేత్తలే కాక, శాస్త్ర వేత్తలు సంధించడం కాస్త ఆలోచించాల్సిన అంశం. ప్రస్తుత ఉమ్మడి రాజధాని హైదరాబాద్ నుంచి ఉఉప్పల్ కు వెళ్లే దారిలో ఉన్న సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యూలార్ బయాలజీ(సీసీఎంబీ) వ్యవస్థాపక డైరక్టర్ పుష్ప మిత్ర భార్గవకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పద్మభూషణ్ అవార్డును వెనక్కి ఇచ్చేస్తున్నానని చెప్పడంతో ఏడాది క్రితం అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వానికి గుదిబండే అని చెప్పకతప్పదు. ఎందుకంటే మోడీ ప్రభుత్వాన్ని ఆర్‌ఎస్‌ఎస్ నడిపిస్తోందని... వామపక్ష పార్టీలు ఆరోపిస్తున్నట్టుగా భార్గవ్ బాహాటంగానే విమర్శించారు. ఎనభై ఏడేళ్ల భార్గవ.. తనకు 1986లో కేంద్ర ప్రభుత్వం ఓ శాస్త్రవేత్తగా దేశానికి చేసిన సేవలను గుర్తించి పద్మ భూషణ్ అవార్డు ఇచ్చినప్పటికి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాల్లో మత పరమైన అంశాలతో కూడిన వ్యక్తుల భావాలను వస్తున్నాయన్న కారణాలతో వెనక్కి ఇస్తున్నానని చెప్పడం ఓ రకంగా శాస్త్ర రంగానికే కుదుపే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం పుచ్చుకున్న అత్యుత్తమ అవార్డును భార్గవ తిరిగి ఇచ్చేయనుండటంపై ఇప్పటికే బీజేపీ దీటుగా సమాధానం ఇచ్చింది..ఇప్పటికి కాకపోయినా భవిష్యత్‌లో ఇలాంటి అంశాలు మోడీ ప్రభుత్వాన్ని ఇరకాటం పెడతాయని చెప్పనక్కరలేదు. ఎందుచేత నంటే పదేళ్ల యూపీఏ పాలన కు ముందు తొలిసారిగా కేంద్రంలో అధికారం చేపట్టిన వాజ్‌పాయి సారధ్యంలో ఎన్డీఏ సర్కార్ హాయంలోని కూడా ఈ విధంగానే నాటి బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్, వామపక్ష పార్టీలు తీవ్రంగానే దుమ్మెత్తిపోసాయి. అప్పట్లో ఒకే చట్టం, ఒకే విధానం, ఒకే మతం అన్న కోణంలో చర్చ జరిగిన సందర్భాలు అనేకం. అప్పుడే ప్రధానిగా వాజ్ పాయి వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చుకోవాల్సిన సందర్భాలూ వచ్చాయి. అప్పుడు కూడా ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ పైనే బోల్డన్ని ఆరోపణాస్త్రాలు వచ్చాయి. నాటి ప్రభుత్వం హాయాంలోనూ తెలుగురాష్ట్రానికి చెందిన ముప్పవరపు వెంకయ్యనాయుడు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిగానూ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరించారు కూడ. ఆ సందర్భంలోనే అప్పుడు వచ్చిన ఆరోపణలతో ఎన్డీఏ సర్కార్ కాస్త వెనక్కి తగ్గడం అందునా వచ్చిన ఆరోపణలకు ధీటుగా సమాధానం చెప్పే స్థితిలో ఎక్కువ బలం లేక పోవడానికి తోడు ఎన్డీఏ సర్కార్ లో మద్దతునిచ్చిన పార్టీలు ఒక్కోక్కోటి ఉపసంహరించుకోవడంతో కుప్పకూలిపోయింది.దీంతో 13 రోజుల వ్యవధిలోనే దేశ ప్రధానిగా వాజ్ పాయి ఘనత సాధించారు కూడ. ఆ తర్వాత తప్పులు సరిద్దుకున్న వేళ..దేశ ప్రజలందరూ మరోసాకి కాంగ్రెస్‌కు పట్టం కట్టడం..మత పరమైన పార్టీలన్నీ ఏకత్రాటిపైకి వచ్చి యూపీఏ కూటమిగా ఏర్పడి కేంద్రంలో పదేళ్ల పాటు పరిపాలన సాగించిన విషయం విదితమే. అయితే వాజ్‌పాయి సారధ్యంలో ప్రభుత్వ హాయంలో జరిగిన లోపాలను సరిచేసుకుంటూ.. బీజేపీ కొత్త వ్యక్తిని మచ్చలేని నేతను ప్రధాని పదవిలో కూర్చొపెట్టడంతో ఆర్‌ఎస్‌ఎస్ చొరవ లేదన్నది నమ్మదగనది కాదు. అయితే పదేళ్ల క్రితం ఎన్డీఏ ప్రభుత్వంలో ఎన్‌సీఈఆర్ టీనీ ప్రక్షాళన చేసే క్రమంలో నాటి మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి మురళీమనోహర్ జోషి..తీసుకున్న నిర్ణయాలపై దేశ యావత్తు గగ్గోలు పెట్టిన అంశాలు ఎప్పటికీ ఎన్డీఏ ప్రభుత్వం మర్చిపోదు. దాదాపు దశాబ్దకాలం తర్వాత కేంద్రంలో ఏ పార్టీ మద్దతు, సహకారం లేకుండా బీజేపీ అత్యధిక మెజార్టీతో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఆవిర్భవించి పాలన సాగిస్తున్న వేళ...అనుకున్నట్టుగా మోడీ చేపడుతున్న తీసుకుంటున్న నిర్ణయాలు నచ్చకపోవడం ఆలోచించ దగ్గ విషయం. మెజార్టీతో కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ అనుకుని తీసుకున్న నిర్ణయాలను ప్రజలపై రుద్దుతున్నారన్న భావన ప్రజల్లో వస్తోంది.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను పరిశీలిస్తున్న..ఇబ్బందికి గురైనట్టుగా దాద్రీ, కసూర్, దళిత కుటుంబ సజీవ దహనం లాంటి ఘటనలతో ఒక్కసారి లేచింది..రాజకీయ పార్టీల నేతలు కారు...సాహితీ వేత్తలే. శివసేన తీసుకున్న నిర్ణయం కావచ్చు, కేంద్ర సాహిత్య అకాడమీ అమలు చేస్తున్న నిర్ణయాలు కావచ్చు...సాహితీలోకం ఉవ్వెత్తున లేవగా...అందుకు మద్దతు అన్నట్టుగా శాస్త్రవేత్త భార్గవ తన అవార్డును వెనక్కు ఇచ్చేస్తున్నట్టు చెప్పడం. ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఒకవైపు, నిరుద్యోగం మరోవైపు దేశాన్ని ఇరకాటంలో పెడుతుంటే ప్రజా సంక్షేమాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వాలు మత, కుల తదితర విద్వేషాలకు ఆజ్యం పోసే విధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమో ఆత్మవిమర్శ చేసుకోవాలి.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో

## పేదలకు మరిన్ని సేవలు

**విజయవాడ, రావా ప్రతినిధి :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా పేదలకు మరింత సేవలు అందించే అవకాశం ఉందని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గంధం చంద్రుడు అన్నారు. గురువారం ఉదయం స్థానిక హోటల్ మార్గ్ కృష్ణారాయ్‌లో కేంద్రప్రభుత్వ నేతృత్వంలోని కామన్ సర్వీస్ సెంటర్ ఒక రోజు సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎపి హ్యూమన్ రిసోర్స్ డైవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ (ఎపిహెచ్‌ఆర్‌డిఐ), కృష్ణాజిల్లా యంత్రాంగం నిర్వహించాయి. కార్యక్రమానికి హాజరైన ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా బడుగు, బలహీన, విద్యలేని వారికి తగు విధంగా న్యాయం చేయవచ్చున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒక ఆయుధంగా మలచుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలను సాధించవచ్చునన్నారు. ఒక విద్యార్థి తన విద్యార్హతకు సంబంధించిన ధృవపత్రాలను డిజిటల్ లాక్‌లో భద్రపరచుకొని వీటి ద్వారా అన్ని పోటీ పరీక్షలకు, ఇతర అవసరాలకు ఎప్పుడైనా సరే వినియోగించుకోవచ్చునన్నారు. డిజిటల్ లాక్ అనేది బ్యాంకు లాకర్ లా ఉపయోగకరమైనదన్నారు. జిల్లాలోని అధికారులు సాంకేతికపరమైన అంశాలను ఆకళింపు చేసుకొని సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులకు అందేవిధంగా ఇలాంటి వర్క్‌షాపులు ఎంతగానో దోహదపడతాయని ఇన్‌చార్జి కలెక్టర్ పేర్కొన్నారు.

## అర్హులైన రైతులకు రుణాలు అందిస్తాం

**వినుకొండ, రావా ప్రతినిధి :** మండల కేంద్రమైన శావల్యాపురం చైతన్య గ్రామీణ బ్యాంకు పరిధిలో అర్హులైన రైతులకు రుణాలు అందజేస్తున్నామని, దళారీ వ్యవస్థను ప్రోత్సహించబోమని మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. కావాలని కొందరు ప్రజాప్రతినిధుల ముందు తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఏ మండలంలో లేని విధంగా 3.75 కోట్లు కొత్త రుణాలు, మూడు కోట్లు స్వల్పకాలిక రుణాలు ముద్ర పథకం ద్వారా ప్రభుత్వం 25 మందికి మంజూరు చేస్తే తాను 120 మందికి రుణాలు అందజేశామని అన్నారు. అర్హతలు సక్రమంగా ఉంటే వెంటనే రుణాలను మంజూరు చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేకాధికారులు

### కలెక్టర్ లక్ష్మీనృసింహం

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రతి మండలానికి ప్రత్యేకాధికారులను నియమించినట్టు కలెక్టర్ డా. పి.లక్ష్మీనృసింహం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, లక్ష్యాలను ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టేందుకు బాధ్యతలను అప్పగించినట్టు కలెక్టర్ వెల్లడించారు.

## పదో తరగతి పరీక్ష ఫీజు గడువు నవంబరు 18

**రావా ప్రతినిధి :** వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు నవంబరు 18లోగా ఫీజులు చెల్లించి, సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.దేవానందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 50 అపరాధ రుసుముతో డిసెంబరు రెండు వరకు గడువు ఉందని వివరించారు. అన్ని సబ్జెక్టులకు రూ. 125, మూడు సబ్జెక్టులకు రూ. 110, ప్రైవేటు విద్యార్థులు రూ. 775 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

## ఈ-కార్యాలయం అమలుతో పారదర్శక పాలన

### జాయింట్ కలెక్టర్ వివేక్‌యాదవ్

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** జిల్లాలో ఈ-కార్యాలయం అమలు వల్ల పని ఒత్తిడి తగ్గడంతో పాటు పనిభారం కూడా తగ్గుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ వివేక్‌యాదవ్ పేర్కొన్నారు. ఈ విధానం వల్ల పాలనలో పారదర్శకత ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ-కార్యాలయంపై అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులంతా పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకున్నప్పుడే సులభంగా పని చేయడానికి వీలుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా మెయిల్ ఐడీ, పాస్‌వర్డు ఇస్తామన్నారు. ఈ-కార్యాలయాలతో ప్రభుత్వ కార్యాలయాల్లోని దస్త్రాలకు పూర్తిస్థాయి భద్రత ఉంటుందన్నారు. దస్త్రాలు దాచేందుకు ప్రత్యేక గది ఉంచాల్సిన అవసరం ఉండదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 8 జిల్లాల్లో ఈ విధానం అమలవుతుందని అన్నారు. ఇందుకు పాత దస్త్రాలను స్కాన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఐవో గంగాధర్, డీఆర్వో బి.హెచ్.ఎస్.వెంకటరావు, పౌరసరఫరాల సంస్థ డీఎం జె.సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు.

## హుదూద్ తుపాను పనులపై సమగ్ర నివేదిక

### పంచాయతీరాజ్ సీఈ వెంకటేశ్వరరావు

శ్రీకాకుళం, రావా ప్రతినిధి : హుదూద్ తుపాను సమయంలో జిల్లా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు ప్రపంచ బ్యాంకు నిధులు విడుదల చేయనున్నందు వల్ల ఆ పనులకు సంబంధించిన సమగ్ర నివేదిక రూపొందించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆ శాఖ ముఖ్య ఇంజినీరు (సీఈ) కె.వెంకటేశ్వరరావు ఆదేశించారు. పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ హుదూద్ తుపానుతో నష్టపోయిన రహదారుల మరమ్మతులకు ప్రపంచ బ్యాంకు నుంచి జిల్లాకు పలు విడతలుగా రూ. 135 కోట్ల మేర నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నిధులు విడుదలయిన వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పీఆర్ ఎస్ఈ ఎ.మోహనమురళి, ఈఈ ఎల్.కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియా వర్సిటీతో ఒప్పందానికి చర్చలు

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** ఉన్నత విద్యలో విదేశీ విశ్వవిద్యాలయాలతో ఒప్పందంలో భాగంగా హైదరాబాద్‌లో వర్సిటీ ఉపకులపతులు ఆస్ట్రేలియాకు చెందిన వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంతో చర్చలు జరిపారు. ఇందులో జిల్లాలకు చెందిన స్థానిక అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి హెచ్ లజపతిరాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ లజపతిరాయ్ మాట్లాడుతూ ఆస్ట్రేలియాకు చెందిన వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంతో స్టూడెంట్ యాక్షన్ టేకెన్ ప్రోగాం, సామాజిక కార్యక్రమాలతో భాగస్వామ్యం , డ్యూయల్ డిగ్రీ వంటి కార్యక్రమాలపై చర్చించామన్నారు. దీనితో పాటు ఇక్కడి యూనివర్సీ వర్సిటీ చేపడుతున్న యోగా కోర్సుకు సంబంధించి అక్కడ విద్యార్థులకు కమ్యూనిటీ హెల్త్ కింద యోగా శిక్షణ ఇచ్చేందుకు వర్సిటీ సుముఖత వ్యక్తం చేసిందన్నారు. జిల్లాలోని తీర ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు వర్సిటీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారన్నారు. తరువాత జరిగిన వేరొక కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యాభివృద్ధి, నైపుణ్యాలున్న మానవ వనరుల తయారీపై కావాల్సిన సహాయం, పోత్సాహానికి సంబంధించి చర్చలు జరిపారన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన వర్సిటీలకు 12(బి) గుర్తింపు వర్తింపచేయడంలో పదేళ్ల మినహాయింపు ఇచ్చి యూజీసీ నిధులు వచ్చేలా సడలింపు చేయాలని మన వర్సిటీ తరపున కోరానన్నారు.

## కిరాణా దుకాణంపై విజిలెన్స్ దాడులు

### రూ. 23.73లక్షల విలువైన నూనె, పప్పులు సీజ్

శ్రీకాకుళం, రావా ప్రతినిధి : జిల్లాలోని నరసన్నపేట మండలం జోగిపేట కూడలి వద్ద గుత్త కిరాణా (హోల్‌సేల్) దుకాణంపై విజిలెన్స్ అధికారుల బృందం దాడులు నిర్వహించి రూ. 23.73లక్షల విలువైన పలు వస్తువులు సీజ్ చేశారు. నూనె డబ్బాలు, పప్పులు నిల్వల్లో తేడాలను గుర్తించిన విజిలెన్స్ అధికారులు వాటిని సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించారు. జిల్లా విజిలెన్స్ ఇనస్పెక్టర్లు ఎల్.రేవతమ్మ, సతీష్‌లతో కూడిన బృందం జోగిపేట కూడలి వద్ద బోయిన వాసుదేవరావుకు చెందిన గుత్త కిరాణ దుకాణంపై దాడులు నిర్వహించగా రికార్డులకు, నిల్వలకు తేడాలున్నట్టు గుర్తించారు. నూనెడబ్బాల నిల్వల్లో అధికమొత్తంలో తేడాలున్నాయని సీఐ రేవతమ్మ తెలిపారు. పామోలిన్, సన్‌ఫ్లవర్, రిఫైన్డ్ నూనె డబ్బాల నిల్వల్లో వ్యత్యాసాలున్నాయన్నారు. 5 లీటర్ల డబ్బాలు 345, 4లీటర్ల డబ్బాలు 33, 3 లీటర్ల డబ్బాలు 49 రికార్డుల కంటె తక్కువగా ఉండగా 2లీటర్ల డబ్బాలు 27 ఎక్కువగా ఉన్నట్టు గుర్తించామన్నారు. అలాగే కందిపప్పు, పెసర, మినపప్పు తదితర నిల్వల్లో కూడా తేడాలు ఉన్నట్టు చెప్పారు. ఈ మేరకు నిత్యవసర వస్తువుల చట్టం ప్రకారం సరకులను సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించినట్టు సీఐ రేవతమ్మ తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ డీసీటీవో రఘురాం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని హంగులతో టిడిపి జిల్లా కార్యాలయం

### కింజరాపు అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ జిల్లా ర్యాలయాన్ని న్ని హంగులతో నిర్మిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం పట్టణంలో ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ఆయనతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ కావతి ప్రతిభాభారతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల కోరికపై కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఫలితంగా కేటాయించిందని వివరించారు. చందాలతో కాకుండా నాయకులు, కార్యకర్తలు సహకారంతో కార్యాలయం నిర్మిస్తామన్నారు. వాణిజ్యసముదాయాలు నిర్మించి కార్యాలయం నిర్వహణ జరిగేలా చేస్తామన్నారు.

అప్పటి రెవెన్యూమంత్రి హోదాలో చెరువుగర్భంలో కాంగ్రెస్ కార్యాలయం నిర్మించిన వ్యక్తులు చట్టబద్ధంగా తెదేపా సేకరించిన స్థలంపై విమర్శలు చేయడం అర్థరహితం అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు కార్యాలయం నిర్మాణాలకు స్థలం కావాలని దరఖాస్తు చేస్తే, ప్రభుత్వం పరిశీలించి కేటాయిస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ప్రతిభాభారతి మాట్లాడుతూ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు తెలుగుదేశం పార్టీపై మాట్లాడే నైతికహక్కు లేదన్నారు. పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, టిడిపి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌతు శిరీష, బోయిన గోవిందరాజులు, ఎమ్మెల్యేలు గుండ లక్ష్మీదేవి, బగ్గు రమణమూర్తి, డాక్టర్ బెందాళం అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్.ఎల్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో జీవిత ఖైదు

శ్రీకాకుళం, రావా ప్రతినిధి : పథకం ప్రకారం పాతకక్షలు కారణంగా వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడు బెండి రమణ మూర్తికి హత్యానేరం కింద జీవితఖైదు, రూ. 5 వేల జరిమానా, ఆధారాలు లేకుండా చేసేందుకు ప్రయత్నించినందుకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి తీర్పు చెప్పారు. ఆమదాలవలస మండలం అక్కివరం గ్రామానికి చెందిన తాండ్ర పాపారావు గ్రామంలో ఇసుక అక్రమ నిల్వలపై పైఅధికారులకు ఫిర్యాదు చేశారు. అతని బంధువు బెండి రమణమూర్తితో గొడవలు ఉన్నాయి. 2011 నవంబరు 5న పనిపైన ఆమదాలవలస వెళ్లిన పాపారావు కనిపించలేదు. అతని కుమారుడు అనుమానంతో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. దర్యాప్తులో నిందితులు కోట శ్రీనివాసరావు, బెండి రమణమూర్తి, తాండ్ర గోవిందరావు, తాండ్ర హరి మద్యం తాగి పథకం ప్రకారం పాపారావును హత్య చేయాలని భావించారు. బెండి రమణమూర్తి అతన్ని వెంబడించి జీడి తోటల్లో కర్రతో దాడిచేసి హత్యచేసి గోతిలో పడివేసినట్లు నేరం అంగీకరించారు. ఈ మేరకు ఆమదాలవలస పోలీసులు కేసు నమోదు చేయగా, అప్పటి సీఐలు ఎం.వీరకుమార్, పి.గోపాలరావులు దర్యాప్తు జరిపారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ తంగి చంద్రశేఖరరావు వాదించారు. రెండో నిందితుడు బెండి రమణమూర్తిపై మాత్రమే నేరం రుజువైంది. మిగిలిన వారిపై కేసు కొట్టి వేశారు.

### అనుమానంతో భార్యపై

## పెట్రోలు పోసి నిప్పంటించిన భర్త

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** భార్యపై అనుమానంతో ఆమెపై తన భర్త పెట్రోలు పోసి నిప్పంటించిన ఘటన జిల్లాలో చోటుచేసుకుంది. 75 శాతం కాలిన గాయాలతో ఆమె మృత్యువుతో పోరాడుతోందని పోలీసులు చెప్పారు. వారి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పలాస- కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన కొత్తపల్లి కాలేశ్ భార్య తేజకు ఇటీవల వేరే వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. దీంతో ఆమెపై అతను అనుమానం పెంచుకున్నాడు. అందులో భాగంగా ఈ గత నెల 29 తెల్లవారుజామున నిద్రిస్తున్న తేజపై కాలేశ్ పెట్రోలు పోసి నిప్పంటించాడు. కాలిన గాయాలతో ఆమె కేకలు వేయగా సమీపంలో ఉన్న వారంతా అక్కడకు చేరుకొని పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె శరీరం 75 శాతం కాలిపోవడంతో మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కాలేశ్, తేజలకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తేజ ఇంటి వద్ద దర్జీగా పనిచేస్తుండగా కాలేశ్ స్థానికంగా ఉన్న ఓ లాడ్జీలో పనిచేస్తున్నాడు. ఈ మేరకు కాశీబుగ్గ స్టేషన్ సీఐ రామకృష్ణ ఆద్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రోటోకాల్ నిబంధనలను విస్మరించొద్దు

### ఉపముఖ్యమంత్రి రాజప్ప

**కాకినాడ, రావా ప్రతినిధి :** జిల్లాలో వివిధ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సమయంలో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించకుండా ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తున్నారనే అంశంపై ఆసక్తికర చర్చ జరిగింది. చర్చ సందర్భంగా హోంమంత్రి చినరాజప్ప జోక్యం చేసుకుని ప్రోటోకాల్‌కు ఎవరు తూట్లు పొడిచినా సహించేది లేదన్నారు. ఈ అంశాన్ని అధికారులు జాగ్రత్తగా గమనించుకుని కార్యక్రమాలు సాఫీగా జరిగేలా చూడాలన్నారు. రావులపాలెం జెడ్పీటిసి మాట్లాడుతూ ఇటీవల మండలంలో పంచాయితీ రాజ్ శాఖకు సంబంధించి జరిగిన ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఆరోపించారు. అసలు ప్రోటోకాల్ నిబంధనలను ఏ విధంగా అమలు చేస్తున్నారో వివరణ కోరారు. దీనిపై జిల్లా రెవెన్యూ అధికారి బి.యాదగిరి ప్రోటోకాల్ అమలుకు సంబంధించిన నియమ నిబంధనలను వివరించారు. గ్రామస్థాయిలో పంచాయితీ నిధులతో చేపట్టే కార్యక్రమాలైతే ఆ పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్‌లు, మండల స్థాయిలో అయితే మండల పరిషత్ అధ్యక్షులు, ఎండివో, జిల్లా పరిషత్ నిధులతో చేపట్టే పనులైతే జిల్లా పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ సిఇఓలు, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లలో అయితే ఆయా చైర్మన్, కమీషనర్‌లు ఇందుకు సంబంధించిన ప్రోటోకాల్ నిబంధనలను ఆచరించాల్సి ఉంటుందన్నారు. తేడావస్తే చర్యలు తీసుకునే అధికారం కూడా వారికే ఉంటుందన్నారు.

ఇదిలావుండగా రావులపాలెం మండలం కొమరాజు లంక గ్రామంలో కూడా ఇదే తరహా



ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిన అంశంపై సమీక్ష జరిగితే సంబంధిత మండలాధ్యక్షుడు ఆమోదించిన పేర్లు ఒకటయితే వాటికి అదనంగా ఆహ్వాన పత్రంలో కొందరు మాజీల పేర్లు జోడించి ముద్రించడాన్ని సభ తీవ్రంగా పరిగణించింది. ఎమ్మెల్యే రెడ్డి సుబ్రహ్మణ్యం ఇక్కడ ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగినట్లు దృవీకరిస్తూ ఎంపి రవీంద్రబాబుతో కలిసి జరిగిన తప్పును సరిచేశామని చెప్పారు. కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రోటోకాల్ నిబంధనలు ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో విధంగా పాటిస్తున్నారని అది మంచి పద్ధతి కాదని అధికార పక్షమైనా ప్రతిపక్షమైనా సమానంగా ప్రోటోకాల్ నిబంధనలు అమలు చేయాలని సూచించారు. దానిపై ఉప ముఖ్యమంత్రి రాజప్ప జోక్యం చేసుకుని జిల్లాలో ప్రోటోకాల్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.

# అమరావతిని సందర్శించిన హైకోర్టు చీఫ్ జస్టిస్

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని 'అమరావతి'లో నూతన న్యాయనగరం ఏర్పాటుకు అవసరమైన స్థలాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ దిలీప్ బి భోస్లే శనివారం పరిశీలించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెంలో ఇటీవల శంకుస్థాపన ప్రదేశాన్ని ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ భోస్లేతోపాటు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.చంద్రయ్య, జస్టిస్ జి.చంద్రయ్య, జస్టిస్ రమేష్ రంగనాథన్ సందర్శించారు. పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని వారు స్వీకరించారు. అమరావతి పెవీలియన్‌లో ఏర్పాటు చేసిన అమరావతి అవశేషాలను, నూతన రాజధాని అమరావతి నగర పటాన్ని తిలకించారు. పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన విశేషాలను సర్బన కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ ప్రీతిరెడ్డి న్యాయమూ ర్తులకు వివరించారు. అనంతరం జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రధాన న్యాయమూర్తిని, న్యాయమూర్తులను పరియం చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో గుంటూరు జిల్లా సెషన్జ్ జడ్జి ఎస్.ఎం.రఫీ మాట్లాడుతూ న్యాయనగరంలో అన్నిరకాల న్యాయస్థానాల ఏర్పాటుతో పాటు న్యాయమూర్తులకు, న్యాయవాదులు, సిబ్బందికి అవసరమైన సౌకర్యాల కల్పన కోసం కూడా తగిన స్థలాలను పరిశీలించారని చెప్పారు. ప్రధాన న్యాయమూర్తి ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. నవంబరు 3న జరిగే ఫుల్ కోర్టు సమావేశంలో న్యాయనగరం ఏర్పాటు, సౌకర్యాల కల్పనపై ఒక నిర్ణయం తీసుకోనున్నారని తెలిపారు. ఎంత స్థలంలో న్యాయనగరం ఏర్పాటు చేసుకోవాలి, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు ఏమిటి అనే విషయాలపై ప్రధాన న్యాయమూర్తి తగిన సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. అయినవోలు, శాఖమూరు, నేలపాడు ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలించడం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న అన్ని సౌకర్యాలను నూతన రాజధానిలో ఏర్పాటు కావాలనే ఆకాంక్షతో న్యాయవ్యవస్థ పనిచేస్తోందని జడ్జి రఫీ వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, గుంటూరు ఆర్‌డీఓ భాస్కరనాయుడు, జిల్లాలోని పలు న్యాయస్థానాలకు చెందిన న్యాయమూర్తులు, గుంటూరు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శాంతకుమార్, హైకోర్టు సీనియర్ అద్వకేటు ఎన్.శేషుకుమార్, తహశీల్దారు సుధీర్ పాల్గన్నారు.




ఆమె

# నవయుగ సత్యభామలు..



ఎంతకీ దుర్మార్గాలను ఆపని నరకాసుర వధకు శ్రీకృష్ణుడు బయలుదేరాడు. వానితోపాటు నేను వస్తానని చెప్పింది. సత్యభామ అయ్యో అబలవు యుద్ధరంగానికెందుకు, అదేమో రాక్షసుడుతో జరిగే యుద్ధం భీకరంగా ఉంటుందన్నాడు కృష్ణుడు. అయ్యే నేను ఒక ప్రక్కన కూర్చొని మీ యుద్ధప్రావిణ్యాన్ని చూస్తాను. ఒక రాక్షసుడిని ఎలా అణగదొక్కుతారో ఒక్కసారి చూడనీ అంటూ ప్రాధేయపడింది సత్యభామ. తీసుకువెళ్లకపోతే అలుగుతుందేమో అని సరే అన్నాడు శ్రీకృష్ణుడు. ఊహించనిదానికంటే భీకరంగా సాగుతోంది యుద్ధం ..అస్త్రాల మీద అస్త్రాలు సంధించుకుంటున్నారు ఇద్దరూ దిక్కులు పిక్కటిల్లేలా ఒకటే శబ్ధాలు, చివరికి పాశుపతాస్త్రం వేశాడు నరకాసురుడు ...అప్పటికే అలసిపోయిన శ్రీకృష్ణుడు దాని వాడికి, వేడికి మూర్ఛపోయాడు. ఇదంతా తిలకిస్తున్న సత్యభామ అపరకాళీ అయ్యింది. విల్లంబులు చేతబట్టింది. కొంగు బిగించి, నారీ సంధించింది. పోరు సాగింది...నరకాసుర వధ జరిగింది. సత్య చల్లబడింది. నవయుగంలోనూ ఇదే జరుగుతోంది...ఆకాశంలో సగం ఉన్న మహిళలు అన్ని రంగాల్లోనూ విస్తరించారు. ఆఖరికి సైనికులుగా కూడా...



- కదనరంగాన భారత మహిళలు
- ఆకాశం నుంచి యుద్ధరంగంలోకి



మన దేశంలోనే కాకుండా శాంతిస్థాపనకోసం అనేక దేశాల్లో తన సేవలను అందిస్తోంది. అయితే యుద్ధ విమానాలను నడపటంలో మాత్రం ఇంకా వెనుకబడే ఉంది. దాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భారత మిలట్రీలో ఇకపై యుద్ధ విమానాలు నడపటానికి కూడా మహిళాపైలైట్లను సిద్ధపరుస్తున్నారు. వాయుదళాధిపతి దీనిపై సమగ్ర సందేశం ఇవ్వగానే రక్షణమంత్రి రక్షణ దళంలోని మూడు విభాగలయిన పదాతి, వాయు, నావికా దళాలను కలసి చర్చించారు. మహిళా యుద్ధవిమాన పైలెట్లు పెళ్లిచేసుకొని, పిల్లలతో ఉంటే వారిపై శిక్షణకు ఖర్చుపెట్టిన రూ. 13 కోట్ల పరిస్థితి పై కూడా వారు చర్చించారు. ఇంకా అత్యధిక సంఖ్యలో ఉండే పురుష సైనికులు వీరిని చిన్నచూపు చూసే అవకాశం ఉందటూ వాదనలూ వినిపించాయి. అయితే పాతకాలపు వాదనలు కట్టిపెట్టి మహిళాసైనికులను యుద్ధవిమానాలు నడిపై పైలెట్లుగాకూడా ఆమోదించారు. ఇలా తమ సమ్మతితెలిపిన వారిలో వాయుదళ మార్షల్ రాహాస్‌కూడా ఉన్నారు.

నిజానికి ఇంతకు ముందు ఆయన మహిళలను యుద్ధవిమానాల పైలెట్లుగా రూపొందించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మహిళలకు ఆరోగ్య సమస్యలుంటాయని, పెళ్లితరువాత తల్లిగా అనేక బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుందని అందువల్ల ఖర్చుతో కూడుకున్న నిర్ణయానికి ఆయనవ్యతిరేకత తెలిపారు. అయితే మహిళలు పోరాటపటిమతో కోర్టుల్లో పిటీషన్ వేయటంతో ఆర్మీ, ఎయిర్ ఫోర్స్‌లలో శాశ్వత ప్రాతిపధికన నియామకాలు చేపట్టాలని ఢిల్లీ హైకోర్టు ఉత్తర్యులు జారీచేసింది. కొద్దివారాల క్రితం నౌకాదళం విషయంలో కూడా అదే రకమైన ఆదేశాలు అందుకున్నారు. దీంతో రక్షణమంత్రి 340 మంది మహిళలను యుద్ధభూమిలో పోరాడే బాంబర్ విమాన పైలెట్లుగా నియామకాలు జరుపుతామని పారేకర్ తెలిపారు. అంతకుముందు, డాక్టర్లు, నర్సులుగా మాత్రమే వారు గాయపడిన సైనికులకు సేవలందించేవారు. కాగా పాకిస్తాన్, అరబ్ ఎమిరేట్స్, ఇజ్రాయేల్, ఇంగ్లాండ్, కెనడా, జర్మనీ, అమెరికా దేశాల్లోని మహిళలు ఇప్పటికే యుద్ధవిమానాల పైలెట్లుగా శత్రువులను వేటాడుతున్నారు.

# అనూహ్యా అత్యాచార దోషికి ఉరిశిక్ష

◆ ముంబై మహిళా కోర్టు తీర్పు ◆ స్వాగతించిన కుటుంబం



దోషి చంద్రభాన్ సనప్

ముంబైలో సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా పనిచేసే తెలుగమ్మాయిపై అత్యాచారం జరిపి దారుణంగా హత్యచేసిన కేసులో దోషి చంద్రభాన్ సనప్ (29)కు మహిళాకోర్టు మరణ శిక్షను విదించింది. ఈ కేసు అత్యంత అరుదైన కోవలోకి వస్తుందని, అందుకని దోషికి మరణ శిక్షను విధించింది. అ కేసు అత్యంత అరుదైన కోవకు చెందుతుందని అందువల్ల దోషికి మరణ శిక్ష విధిస్తున్నామని అతను చనిపోయేవరకు ఉరితీయాలని మహిళా ప్రత్యేక కోర్టు జడ్జి వృశాలి జోషి తీర్పు వెలువరించారు. దోషికి అనుకూలంగా ఉపశమన పరిస్థితులు లేవనీ, గరిష్ట శిక్ష ఒక్కటే సమాజానికి ఈ తరహా వ్యక్తులకు సందేశం పంపుతుందన్నారు. ఈ కేసు 2012 నాటి ఢిల్లీ సామూహిక అత్యాచారాన్ని గుర్తుచేసిందనీ, మహిళలకు భద్రమైన నగరమైన ముంబై ప్రతిష్టకు దెబ్బతీసిందని జడ్జి వ్యాఖ్యానించారు. తల్లి దండ్రులు , మహిళలు సమాజంలో అన్ని వర్గాల్లో నిస్సహాయ భావనను సృష్టించిందన్నారు. నేరం క్షణకాలంలో జరిగింది కాదనీ, ముందస్తు ప్రణాళిక ప్రకారమే చేశారన్నారు. తలకు .జననావయవంపై గాయాలు, ఊపిరాడకపోవడం వల్ల మరణం సంభవించినట్లు వైద్య నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. బాధను వివరించేందుకు బాధితురాలు ఇక్కడ లేదని, దోషి తన కోరికను తీర్చుకునేందుకు అసహాయ మహిళపై బలప్రయోగంతో అత్యాచారం జరిపి ప్రాణం తీయడం స్త్రీత్వానికే అవమానమని పేర్కొన్నారు. బాధితురాలి కుటుంబం గురించి కూడా కోర్టు ఆలోచించిందనీ, ఆమె ఆర్జనపరురాలినీ, తల్లిదండ్రులు వరుడికోసం అన్వేషిస్తున్నారని వివరించారు. భారతీయ శిక్ష స్మృతిలో సెక్షన్ 302 (హత్య) సెక్షన్ 376 (అత్యాచారం సందర్భంగా గాయపరచడం ద్వారా మహిళ మరణానికి దారితీయడం) సెక్షన్ 201( నేరానికి సంబంధించిన సాక్ష్యాధారాలను కనుమరుగు చేయడం) ల కింద ఈ కేసులో విచారణలో 39 సాక్ష్యాలను పరిశీలించారు. చంద్రభానుకు మరణశిక్ష విధించాలని విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ డిమాండ్ చేసింది. అతనిపై సానుభూతి చూపితే బాధితురాలి తల్లిదండ్రులుగానీ, సమాజంగానీ న్యాయం జరిగిందని భావించరని వాదించింది. తీర్పు అనంతరం కోర్టు నుంచి బయటికి వచ్చాక చంద్రభాన్ భోరుమన్నాడు. తానే నేరానికి పాల్ప డలేదని, మరణ శిక్షపడుతుందని ఊహించ లేదని విలేకరులకు తెలిపాడు. తీర్పు చట్టవి రుద్ధమనీ, అప్పీలు చేస్తానని అతని తరుపు న్యాయవాది ప్రకాశ్ సాల్సింగికర్ తెలిపారు.

ఏంజరిగిందంటే ముంబైలోని టీసీఎస్ సంస్థలో ఐటీ ఇంజరీరుగా పనిచేసే ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా మచిలీపట్నం నికి చెందిన సింగవరపు ఎస్తేరు అనూహ్య (23) సొంతూరు నించి బయల్దేరి 2014 జనవరి 5న తెల్లవారు జామున ముంబయి లోక్‌మాన్యతిలక్ టెర్మినల్ రైల్వేస్టేషన్‌లో దిగాక కనిపించకుండా పోయారు. జనవరి 16న సగంకాలిన, కుళ్లిపోయిన మృతదేహం శివార్లలోని భందూప్ ఈస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవేవద్ద లభించింది. పోలీసుల సమాచారం ప్రకారం రైల్వేస్టేషన్‌లో ఒంటరిగా కూర్చున్న ఆమెను గుర్తించిన చంద్రభాన్ ట్యాక్సీలో తీసుకెళుతానంటూ బయటకు తీసుకువచ్చి తర్వాత బెదిరించి ద్విచక్రవాహనంపై కంజూర్ మార్గ్ కార్వేనగర్ సమీపంలో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కొట్టి, అత్యాచారానికి పాల్పడి, గొంతునులిమి చంపేశాడు. తర్వాత మృత దేహంపై పెట్రోలు పోసి నిప్పంటించాడు. ముంబై పోర్టర్‌గా, నాసిక్‌లో అప్పుడప్పుడు డ్రైవర్‌గా పనిచేసే చంద్రభాన్ కు నేరచరిత్ర ఉంది. ముంబై నేరవిభాగం పోలీసులు రైల్వేస్టేషన్ లోని 36 సీసీటీవీ కెమెరాల దృష్యాలను పరిశీలించి సుమారు 2,500 మందిని ప్రశ్నించి తర్వాత గత ఏడాది మార్చిలో చంద్రభాన్‌ను అరెస్టు చేశారు. 22 నెలలపాటు సాగిన విచారణ సాక్ష్యాదారలతో పోలీసులు అరెస్టు చేయడంతో చంద్రభానును కోర్టు దోషిగా నిర్ధారించి మరణశిక్ష ఖరారు చేసింది.

### కిరాతకులను కఠినంగా శిక్షించాలి

అనూహ్యకు ఇంజనీరింగ్ పూర్తయిన వెంటనే ముంబై మహానగరంలో ఉద్యోగం రావడంతో ఎంతో సంతోషించామని కాని ఆనందం ఎక్కువ సమయం నిలవకుండానే దుర్మార్గుల చేతిలో బలవుతుందనుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. కిరాతకంగా వ్యవహరించేవారిపై కనువిప్పు కలిగేలా శిక్ష ఉందన్నారు.


# స్థిరాస్తికి మంచి రోజులు

..... వడ్డీ రేట్ల కోత కొనసాగొచ్చు ..... ద్రవ్యోల్బణం ఉంది




ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంటుందని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ అంచనా వేశారు. వడ్డీ రేట్లలో కోతలు సైతం కొనసాగొచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థిరాస్తి రంగంపై శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రిజర్వు బ్యాంకు ఈ ఏడాది నాలుగు సార్లు కీలక రేట్లను తగ్గించింది. ఇది స్థిరాస్థి రంగానిక అనుకూల పరిణామమని అన్నారు. రిజర్వు బ్యాంక్ 2015లో ఇప్పటివరకు 1.25 శాతం వరకు విధాన రేట్లను తగ్గించిన విషయం విదితమే. అధిక వడ్డీ రేట్ల కారణంగా స్థిరాస్తి రంగంపై ప్రభావం పడింది. అందుకు కొంత కాలం ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచాలనుకున్నాం. అదృష్టవశాత్తు అది జరిగింది. గత ఏడాది కాలంగా జరిగిన పరిణామాల విషయంలో సంతృప్తిగా ఉన్నాం. ఆర్‌బీఐ నాలుగు సార్లు సానుకూల చర్యలు తీసుకోవడం గమనించాల్సిన విషయమని ఆయన అన్నారు. ఈ తక్కువ వడ్డీ రేట్ల స్థాయిలు కొనసాగుతూనే ఉంటాయని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లోనూ తాము ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచగలిగామని జైట్లీ అన్నారు. స్థిరాస్తి రంగం ఆర్థిక వ్యవస్థతో పాటే పుంజుకోవాలని, అంతే తప్ప వ్యాపారం మెరుగుపడడానికి సబ్సిడీలే ప్రధాన ఆధారం కారాదన్నారు. డెవలపర్లు కోసం ఎదురుచూడకూడదని, మన బ్యాంకులు డెవలపర్లకు రుణాలిచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించినంత వరకు స్థిరాస్తి రంగం కీలకమైనది. మరిన్ని టౌన్‌షిప్‌లు, స్మార్ట్ నగరాలు అవసరమైన ఈ నేపథ్యంలో చిన్న పట్టణ ప్రాంతాలను మంచి మౌలిక వసతులు, రోడ్ల ద్వారా అనుసంధించాల్సి ఉంది. భారీ స్థిరాస్తి ప్రాజెక్టులకు భూ లభ్యతపై సమస్యలున్న విషయాన్ని అంగీకరిస్తున్నానన్నారు.

# నదుల అనుసంధానంతోనే అభివృద్ధి



## సిఎం చంద్రబాబు

**నెల్లూరు, రావా ప్రతినిధి :** నదులను అనుసంధానం చేయడం వలనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. పొదలకూరులో ఆయన 60 కోట్ల రూపాయలతో తెలుగుగంగ ఎడమ కాల్వ బ్రాంచీ కెనాల్, శాశ్వత ఎత్తిపోతల పథకానికి గత నెల 30న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ కేవలం ఆరు నెలల్లోనే గోదావరి నది కృష్ణానదికి అనుసంధానం చేయడం జరిగిందని, దీనితో పట్టిసీమను నీటిని ఇవ్వగలిగామని అన్నారు. గోదావరి నదిలో తప్ప కృష్ణ, పెన్నా నదులలో నీరు లేదని అన్నారు. గత ఏడాది రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అతి తక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఎక్కువ నీరు ఉన్న గోదావరి నుండి తక్కువ నీరు గల నదులకు అనుసంధానం చేస్తే కరవు నివారించవచ్చని అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగానే త్వరలో కృష్ణానదిని పన్నా నదికి అనుసం ధానం చేయడం వల్ల నెల్లూరులో శాశ్వతంగా కరవు నివారించవచ్చని అన్నారు. ఈ నేపథ్యంలో సోమశిల జలాశయంలో 146 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగి జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించ వచ్చని అన్నారు. శంకుస్థాపన చేసిన ఎత్తిపోతల పథకం వల్ల పొదలకూరు మండ లంలో 28 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. అలాగే వెలుగొండ ప్రాజెక్టు నుంచి టన్నల్ పనులు పూర్తి చేయగలిగితే ఉదయగిరి నియోజకవర్గంలో 80 వేల ఎకరాలకు సాగునీటిని అందించవచ్చని అన్నారు. 16 వేల కోట్ల రూపాయలతో రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రయాసపడాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 200 పెన్షన్‌ను 1000 రూపాయలకు పెంచామని, దీంతో 43 లక్షల మంది లబ్ధిపొందు తున్నారని అన్నారు. ఆరువేల కోట్ల రూపాయలు ప్రభుత్వంపై అదనపు భారాన్ని భరిస్తు న్నామని అన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణం 17 నెలల క్రితం ఒక కల కాగా నేడు అది సాకారమైందని అన్నారు. ప్రపంచం మెచ్చదగిన విధంగా రాజధానిని నిర్మిస్తామని అన్నారు. రాష్ట్రం విడిపోవడానికి కారణం కాంగ్రెసే అని అన్నారు. రాష్ట్ర రాజధాని ఏర్పాటులో వైకాపా అడుగడుగునా అడ్డంకులు పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

అమరావతి శంకుస్థాపనకు తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు రాగా, ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న పార్టీలు రాకపోవడం విచారకరమని అన్నారు. ఇటీవల జరిగిన సర్వేలో పరిశ్రమల ఏర్పాటులో గుజరాత్ మొదటి స్థానంలో ఉండగా ఏపీ రెండవ స్థానంలోకి వచ్చిందని, వచ్చే ఏడాదికి మొదటి స్థానానికి ఏపీ వస్తుందని అన్నారు. 30 కోట్ల రూపాయల వ్యయమయ్యే బేగపూడి లింక్ కెనాల్ పనులను ప్రారంభించేందుకు ఇరిగేషన్ శాఖతో మాట్లాడి మంజూరు చేస్తామన్నారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాఘవరావు, ఎమ్మెల్సీలు చంద్రమోహనరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోర్ బ్యాంకింగ్‌తో మెరుగైన సేవలు

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** తపాలా శాఖ కార్యాలయాల్లో కోర్ బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలు అందించనున్నట్లు జిల్లా తపాలా శాఖ సూపరింటెండెంట్ జె.ప్రసాద్‌బాబు అన్నారు. నరసన్నపేట మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీసులో ఇంటర్నెట్ సదుపాయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోర్ బ్యాంకింగ్ విధానం అమలుతో జిల్లాలోని 17 లక్షల మంది ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించగలుగుతామన్నారు. జిల్లాలో శ్రీకాకుళం, టెక్కలి, ఆమదాలవలస ప్రధాన తపాలా కార్యాలయాలతో పాటు పలాస, నరసన్నపేట ఉప తపాలా కార్యాలయాల్లో కోర్ బ్యాంకింగ్ పద్ధతి ప్రారంభించినట్లు ప్రసాద్‌బాబు చెప్పారు. త్వరలో నరసన్నపేట మార్కెట్, శ్రీకాకుళం జిల్లా కోర్టు, రాజాం తపాలా కార్యాలయాల్లో కూడా ఈ విధానం ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. డిసెంబరు నాటికి జిల్లాలోని 65 ఉప తపాలా కార్యాలయాల్లో కోర్ బ్యాంకింగ్ విధానం అమలులోకి వస్తుందని ఆయన వివరించారు. తిరుపతి టికెట్లతో పాటు ఖాతాదారుల లావాదేవీల సదుపాయం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. వచ్చే జనవరి నుంచి ప్రారంభమై మార్చి నాటికి జిల్లాలోని 424 గ్రామీణ తపాలా కార్యాలయాల్లో సైతం అంతర్జాల విధానం అందుబాటులోకి తీసుకువస్తామని సూపరింటెండెంట్ చెప్పారు. తపాలా శాఖ కార్యాలయాల ద్వారా భారతదేశంలో ఎక్కడి నుంచైనా సేవలు పొందవచ్చన్నారు. నరసన్నపేట, శ్రీకాకుళం, టెక్కలి కేంద్రాల్లో త్వరలో ఏటీఎంలు కూడా ప్రారంభమవుతాయని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం శేఖర్, సీబీఎస్ఓఎ జేసీ సత్తిబాబు, కామేశ్వరరావు, సన్యాశిరావు, న్యాయవాది సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి హుండీ ఆదాయం రూ.1.84 కోట్లు

**తిరుపతి, రావా ప్రతినిధి :** శ్రీ వెంకటేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు వస్తుండడంతో గురువారం ఒక్క రోజు హుండీ ఆదాయం రూ.1.84 కోట్లు లభించినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. గురువారం ఉదయం నాలుగు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు భక్తులు స్వామివారిని దర్శించుకుని హుండీలో సమర్పించిన కానుకలను ఆలయ పారకామణి అధికారులు లెక్కించగా.. రూ.1.84 కోట్లు వచ్చినట్లు టీటీడీ అధికారులు తెలిపారు..

## చెరువులను నీటితో నింపాలి

**గుంటూరు, రావా ప్రతినిధి :** రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నియోజకవర్గంలో ఉన్న ఎత్తిపోతల పథకాలను ఆసరాగా చేసుకుని సాగునీటి చెరువులలోకి నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. విద్యుత్‌శాఖక పర్యవేక్షణ ఇంజనీర్ జయభారతిరావుతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. నియోజకవర్గంలోని 75 తుళ్ళూరు బలసుపాడు, కోనూరు, అనంతవరం, గ్రంధశిరి తదితర ఎత్తిపోతల పథకలకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఆయా ఎత్తిపోతల కమిటీ సభ్యులు కూడా ఆయా పథకాల పరిధిలో వారు నీటి రైతుల అవసరాలను గుర్తించి ఆయకట్టుతో సంబంధం లేకుండా అవకాశమున్న వరకు సాగునీటిని అందించాలని అన్నారు. రైతులు కూడా ఇరిగేషన్ అధికారులకు సహకరించి ఎత్తిపోతల పథకాల నుండి మైనర్ ఇరిగేషన్ కాల్వల నుంచి శ్రమదానం ద్వారా నీటిని తరలించడానికి కృషి చేయాలన్నారు.

## ఎల్పీ సెట్ ఆప్షన్ల నమోదుకు గడువు పెంపు

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** తెలుగు, హిందీ భాషా పండిత కోర్సుల్లో చేరేందుకు ఉద్దేశించిన ఎల్పీసెట్ వెబ్ కౌన్సెలింగ్‌లో ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు గడువును ఈ నెల 29 వరకు ప్రభుత్వం పెంచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి.దేవానందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఎల్పీసెట్ ఉత్తీర్ణులయిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## రేవంపలాం వద్ద భూముల పరిశీలన

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** జిల్లాలో ఆక్వా కల్చర్‌కు మంచి రోజులు రానున్నాయి. ఇప్పటికే కాకినాడలో రొయ్యపిల్లల తయారీ, నాణ్యత పరీక్షల కేంద్రం ఏర్పాటుకు సిద్ధమైన ప్రభుత్వం ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జిల్లాలో ఆక్వా సాగుకు సంబంధించి పరిశోధన, పిల్లల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు విదేశీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా థాయిలాండు దేశంలోని సీపీ గ్రూపునకు చెందిన కంపెనీ అధ్యక్షుడు చచోరియన్ లిమ్‌చరౌన్, కేంద్ర ప్రభుత్వం ప్రతినిధి డాక్టర్ ఎన్.ఎన్. మోహన్‌దాస్‌తో కలసి పోలాకి మండల పరిధిలో గల రేవంపలాం వద్ద ఉన్న పోర్టు భూములను పరిశీలించారు. పరిశ్రమల ఏర్పాటుకు 100 ఎకరాల భూమి అవసరం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు చెపుతున్నారు. ప్రధాన పరిశ్రమలతో పాటు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉంటుందని కేంద్రం ప్రతినిధి మోహన్‌దాస్ తెలిపారు. రేవంపలాంలో 31 ఎకరాలు మాత్రమే ఉందని మండల తహసీల్దార్ పేర్కొన్నారు.

ఈ ప్రాంతంలో ఉన్న రొయ్యల చెరువులను పరిశీలించిన థాయిలాండ్ ప్రతినిధులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరో వారం రోజుల్లో మళ్లీ వస్తామని, జిల్లాలో ఇంకా పలు ప్రాంతాలు చూడాల్సి ఉందని మోహన్‌దాస్ చెప్పారు. ప్రతినిధుల వెంట మత్స్యశాఖ పరిశీలకుడు సురేశ్‌బాబు, ఆర్ఐ బాలకృష్ణ, అనీల్‌కుమార్, వీఆర్వోలు హరిబాబు, వెంకునాయుడు, తదితరులు ఉన్నారు.

## అధికారికంగా ఎర్రన్నాయుడి జయంతి

### ఉత్తర్వులను జారీ చేసిన ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కృష్ణారావు

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసినట్టు కలెక్టర్ డాక్టర్ పి.లక్ష్మీనృసింహం తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఐ.వై.ఆర్.కృష్ణారావు ఉత్తర్వులను జారీ చేశారన్నారు. ఏటా ఈ కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. వర్ధంతిని నవంబరు 2వ తేదీన, జయంతిని ఫిబ్రవరి 23న నిర్వహిస్తామన్నారు. ఆయా రోజుల్లో ఎర్రన్నాయుడి విగ్రహానికి పూలమాలలతో అలంకరణ చేయాలని, సభను నిర్వహించి, కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

## 4న జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం

**కర్నూలు, రావా ప్రతినిధి :** నవంబర్ 4వ తేదీన స్థానిక జడ్పీ హాల్‌లో స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు జడ్పీ చైర్మన్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది వరకు జరగాల్సిన ఈ సమావేశం పలు రకాల కారణాలతో వాయిదా పడుతూ వచ్చిందన్నారు. నాలుగవ తేదీన నిర్వహించే సమావేశానికి ఆయా శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యువత వ్యవసాయ రంగంలో ముందుండాలి

### రామ్మోహన్‌నాయుడు

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** యువత వ్యవసాయ రంగంలో ముందుండాలని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ఆమదాలవలస పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో 'ప్రీ-రబీ రైతు సమ్మేళనం' అనే అంశంపై నిర్వహించిన చర్చా వేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఏరువాక కేంద్రం, గోగునార పరిశోధన స్థానం, వ్యవసాయ పరిశోధన స్థానాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. రైతులు యాంత్రీకరణ పద్ధతులతో పాటు ప్రభుత్వ రాయితీలు ఉపయోగించుకుని, ఎప్పటికప్పుడు పంట మార్పిడి విధానాన్ని అవలంభిస్తూ లాభసాటి వ్యవసాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన విప్ కూన రవికుమార్ మాట్లాడుతూ రైతులు సేంద్రీయ పద్ధతులను అవలంభిస్తూ, భూసారాన్ని పెంచుకుంటూ, అధిక దిగుబడులు సాధించాలని కోరారు. శాస్త్రవేత్తలు, అనుభవమున్న రైతులు మిగతా రైతులకు శాస్త్రపరిజ్ఞానాన్ని అందించేందుకు కృషిచేయాలన్నారు. సేంద్రీయ పంటలకు విదేశీ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉందన్నారు. అదేవిధంగా జిల్లాలో పువ్వుల పెంపకం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వారు శాస్త్రవేత్తలతో కలిసి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సుమారు రూ. 20 లక్షలు ఖరీదైన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకే అధిక శాతం రాయితీలను ప్రభుత్వం కల్పిస్తోందని, చిన్న, సన్నకారు రైతులకు రాయితీల ద్వారా ఉపయోగం ఉండడంలేదన్నారు. సోంపేటకు చెందిన రైతు సింహాచలపాడి మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలపై రాయితీలుకల్పిస్తున్నప్పటకీ, యంత్రం కొనుగోలుకు రబీ పంట సమయంలో దరఖాస్తు చేసుకుంటే ఖరీఫ్ పంట సమయం వరకూ అందించడంలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై వ్యవసాయశాఖాధికారులు మాట్లాడుతూ ఆన్ లైన్‌లో సాంకేతిక అంశాలు పూర్తయిన తర్వాతే రైతులకు రాయితీ యంత్రాలు అందిస్తామన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు రబీ పంటలపై సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం ఎంపీ, విప్, శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు 'రబీలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు', 'వాతావరణం ఆధారంగా పురుగు మందులు, తెగుళ్ల యాజమాన్యం', 'వరి మాగాణుల్లో దున్నకుండా మొక్కజొన్న, చోడి సాగు' పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అనకాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ వేణు గోపాలరావు, చింతపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ బి.పద్మోదయ, శ్రీకాకుళం వ్యవసాయశాఖ జేడీ అప్పలస్వామి, సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ డి.చిన్నంనాయుడు, ఎ.ఉపేంద్ర, జె.జగన్నాథం, ఎం.సురేష్‌కుమార్, జి.చిట్టిబాబు, డి.అనిల్‌కుమార్, ఆమదాలవలస పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, అభ్యుదయ రైతు బి.వి.రమణమూర్తి, పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఏర్పాట్లు

### మంత్రి ప్రత్తిపాటి

**గుంటూరు, రావా ప్రతినిధి :** ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతుల చెంతకు చేర్చి వర్షాభావ పరిస్థితులను సైతం రైతులు ఎదుర్కొనేందుకు తమ ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం స్థానిక నాగార్జున హోటల్‌లో రాష్ట్రంలోని 13 జిల్లాల వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ 13 జిల్లాల వ్యవసాయ అధికారులు తమ జిల్లాలలో పంటల పరిస్థితి ఏ దశలో ఉన్నదీ, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు చర్యలు ఏమిటి, రైతులు తమ పంట నష్టపోకుండా వ్యవసాయాధికారులు చేపట్టాల్సిన తదుపరి చర్యలు ఏమిటి అన్న అంశాలపై కూలంకుషంగా చర్చించి ఒక ముసాయిదాను ఇవ్వాల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం కొనతలపెట్టిన రెయిన్ గన్స్ విషయంలో మరియు ఆవశ్యకతను గురించి కూడా తెలియజేయాలని మంత్రి ఉద్బోదించారు. ప్రసుత్తం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయలపైన దృష్టి సారించడం జరిగిందని రెయిన్‌గన్ వాడకం, కొనుగోలుపై గురువారం ముఖ్యమంత్రి కార్యాలయంలో చర్చ జరిగిందని,



దీనిపై శనివారం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్రానికి 196 కరవు మండలాల జాబితాను పంపడం జరిగిందని, కరవు మండలాలకు 33 శాతం కంటే తక్కువ పండిన మండలాలను కరవు మండలాలుగా నిర్ణయించడం జరిగిందని, వీటిని ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఎక్కడైనా పశుగ్రాసం తక్కువైనట్లయితే వారికి కూడా పశుగ్రాసం అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పప్పుధాన్యాలను పండించే రైతులను ప్రోత్సహించాల్సిందిగా వ్యవసాయ శాఖాధికారులను మంత్రి కోరారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి విజయ్‌కుమార్, డైరెక్టర్ సుజయ్‌రెడ్డి, 13 జిల్లాలకు చెందిన వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యంత్రాంగానికి సిఎం చురక

**నెల్లూరు, రావా ప్రతినిధి :** జిల్లాలో ఇటీవల పెరిగిన డెంగ్యూ మరణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని బహిరంగ సభలో ప్రస్తావిస్తూ మున్సిపాలిటీలకు, పంచాయితీలకు సంబంధించి 13వ ఫైనాన్స్ కింద పెండింగ్‌లో ఉన్న 207 కోట్ల రూపాయలు విడుదల చేయించామని, ఈ నిధులను పారిశుధ్య కార్యక్రమాలకు, దోమల నివారణకు, ప్రజారోగ్యానికి ఖర్చు చేయాలని అన్నారు. అయితే జిల్లాలో అలాంటి పరిస్థితి ఏమి కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 15 మంది డెం గ్యూ వ్యాధిసోకి చనిపోవడాన్ని గమనిస్తే ఇక్కడ అధికార యంత్రాంగం పనిచేస్తున్నట్లా లేదా అని ప్రశ్నించారు. తాను శనివారం ఉదయం రెండు గంటల పాటు నగరంలో పర్యటిస్తానని ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం కనిపించినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని అన్నారు. ఈ విషయం బహిరంగ సభలో హాజరైన కలెక్టర్ ముందు ముఖ్యమంత్రి మాట్లాడడం గమనార్హం.

## కర్నూలులో రాష్ట్రస్థాయి హాకీ పోటీలు

**కర్నూలు, రావా ప్రతినిధి :** నవంబర్ 12 నుంచి 14 వరకు కర్నూలులో కల్యాణమ్మ స్మారక రాష్ట్రస్థాయి హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా హాకీ సంఘం కార్యదర్శి సుధీర్ తెలిపారు. 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## చంద్రభానుకు ఉరిశిక్ష విధింపు హర్షణీయం

**గురజాల, రావా ప్రతినిధి :** గత ఏడాది ముంబైలో సంచలనం రేపిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అనూహ్య హత్యలో దోషిగా తేలిన చంద్రభానుపై స్వల్పకాలంలో విచారణ నిర్వహించి ఉరిశిక్ష విధించిన ముంబై సెషన్‌కోర్టు తీర్పు హర్షణీయమని ఐద్వా సంఘం నాయకురాలు సామ్రాజ్యం అన్నారు. ఆమె మాట్లాడుతూ నేరప్రవృత్తి కలిగిన వారికి ఈ తీర్పు గుణపాఠమని అన్నారు. కేసు విషయంలో ఎలాంటి అలసత్వం చూపకుండా నమోదు చేసి కేసు విచారణకు సహాయపడిన పోలీసుల విధిని ఆమె అభినందించారు. చిన్నారులపై జరుగుతున్న అత్యాచార సంఘటనల్లో దోషులుపై ఇలాంటి తీర్పు అమలు పరిస్తే భవిష్యత్‌లో జరగబోవని ఆమె అన్నారు.

## ప్రత్తిపాడును ఆదర్శ నియోజకవర్గంగా నిలపాలి

### : మంత్రి రావెల

**గుంటూరు, రావా ప్రతినిధి :** ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలపాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి రావెల కిశోర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధిపై పంచాయితీరాజ్, రోడ్లు భవనాల శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, నెడ్‌క్యాప్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని శాఖలకు స్పష్టమైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని అధికారులకు లక్ష్యాలు నిర్ణయించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. విలేకరులతో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు పంచాయితీరాజ్, రోడ్డు భవనాల శాఖలకు 200 కోట్లు కేటాయించడం జరిగిందని నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో అప్రోచ్‌రోడ్లు వేసేందుకు నిర్ణయించామన్నారు. ఈ సంవత్సరం 80 శాతం రోడ్లు పూర్తి చేస్తామని, మిగిలిన 20 శాతం వచ్చే సంవత్సరానికి పూర్తి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి వలన నీటి కొరత ఎక్కువగా ఉన్నదని, నాగార్జున సాగర్, శ్రీశైలంలో తగినంత నీరు లేనందున తాగునీరు, సాగునీరు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు. నిరుద్యోగ యువతకు ఎస్సీ కార్పొరేసన్, నెడ్‌క్యాప్ ద్వారా సోలార్ పవర్ సిస్టంపై సూర్యమిత్ర స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాంను అందిస్తున్నట్లు, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు.

## నేర ప్రవృత్తి మానుకోవాలి : డిఎస్పీ

**కర్నూలు, రావా ప్రతినిధి :** నేరాలు చేసి పోలీసు రికార్డుల్లోకి ఎక్కడం సమాజానికి కళంకం అని నంద్యాల డిఎస్పీ హరినాదరెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మాజీ నేరగాళ్లతో సమావేశం జరిగింది. ఫ్యాక్షన్, ఎన్నికల గొడవలు, నాటుసారా విక్రయాలు, జూదం వంటి నేరాలతో నిత్యం సతమతమయ్యే వ్యక్తులు తన రక్తసంబంధ వ్యక్తుల భవిష్యత్ కూడా అంధకారమవుతుందన్నారు. నేరాలకు మానుకొని ఇంటిపనులకు, ఆర్థిక ఎదుగుదల కోసం పనులు, వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ ప్రతాప్‌రెడ్డి ఎస్సైలు మురళీమోహన్, నరేంద్రకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 'గిరిపుత్రిక' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మాచర్ల, రావా ప్రతినిధి :** నూతనంగా ప్రవేశపెట్టిన గిరిపుత్రిక కల్యాణ పథకాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ అధికారి ఈశ్వరయ్య అన్నారు. ఏప్రిల్ 1, 2015 తర్వాత వివాహం జరిగిన యువతులు, కుటుంబ ఆదాయం, 2.50 లక్షల ఆదాయం ఉన్న వారు ఈ కల్యాణ పథకానికి అర్హులని అన్నారు. అర్హులైన వారు దరఖాస్తులు పంపుకోవాలని ఈశ్వరయ్య కోరారు. దరఖాస్తులను పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తామని అన్నారు.

## కొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రాలే జతచేయాలి

**శ్రీకాకుళం, రావా ప్రతినిధి :** జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, వికలాంగ విద్యార్థులు ఉపకారవేతనాలు, బోధనా ఫీజుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న సమయంలో 2011 మే 26వతేదీ తరువాత జారీచేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రాలనే జతచేయాల్సి ఉందని సాంఘీక సంక్షేమ శాఖాధికారి కె.ఎస్.కె.వి.వి.ఆర్. ధనుంజయరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి


**కర్నూలు, రావా ప్రతినిధి :** శ్రీశైలం రిజర్వాయర్ నుండి కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి మొదలైంది. ఆంధ్ర ప్రాంతంలోని కుడిగట్టు జలాశయంలో 2.123 మిలియన్ యూనిట్లు, తెలంగాణ ఎడమగట్టు ఉత్పత్తి కేంద్రంలో 2.733 మిలియన్ల విద్యుత్ ఉత్పత్తి జరిగినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 71.7683 టీఎంసీల నీరు నిల్వ ఉంది. డ్యాం నీటిమట్టం 845.90 అడుగులకు చేరుకుంది. దిగువన నాగార్జున సాగర్‌కు 10010 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## 4న జ్యోతిరావు పూలే, సావిత్రిబాయ్ పూలేల విగ్రహావిష్కరణ

**గురజాల, రావా ప్రతినిధి :** నవంబర్ నాలుగున బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయ్ పూలేల విగ్రహాలను ఆవిష్కరించనున్నారు. ఈ విషయం బిసి సంఘం నాయకులు కృష్ణామాచారి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజంలోని రుగ్మతలను తొలగించేందుకు ఎనలేని కృషి చేసిన మహానాయకుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. అలాగే సావిత్రిబాయ్ పూలే ఉపాధ్యాయురాలిగా పలువురు మహిళలను విద్యావంతులుగాతీర్చిదిద్దిన విషయం మరువరానిదని అన్నారు. వీరిరువురి విగ్రహావిష్కరణ నవంబర్ 4న గురజాలకు సమీపంలోని కృష్ణానది తీరంలో గల సత్రశాల వద్ద జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి బిసి సంఘం నాయకులు, ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హర్భజన్ – గీతా వివాహం



**జలంధర్ :** టీమిండియా ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్(35), సినీ నటి గీతా బస్రాల వివాహ వేడుక అక్టోబరు 29న వైభవంగా జరిగింది. హర్భజన్, బస్రా ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. తెలుపు రంగు షేర్వాణీ, ఎర్రటి తలపాగా ధరించిన హర్భజన్ తమ సంప్రదాయానికి అనుగుణంగా చేతిలో కత్తి పట్టుకోగా, ఎరుపు, బంగారు లెహంగాతో పెళ్లి కూతురు గీతా మెరిసింది. వైభవంగా జరిగిన వీరి వివాహ వేడుకకు పలువురు బంధువులు, స్నేహితులతో పాటు బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, అతని భార్య అంజలి హాజరయ్యారు. వేడుకలో భాగంగా మెహందీ, విందు కార్యక్రమాలు నిర్వహించారు.


BEST-FOOD BEST-SERVICE BEST-PRICE

Enjoy Tasty.....
GOLDEN PAVILION'S
NAWABI BIRYANI FESTIVAL


FESTIVAL OFFER
30 Items of different tasty BIRYANI

SPECIAL OFFER
Get One 200ml Coca-Cola FREE with every BIRYANI

Introducing FIRST TIME in A.P.
CHICKEN BIRYANI MANDI
MUTTON BIRYANI MANDI



GOLDEN PAVILION FAMILY RESTAURANT
Opp: V.K.Super Bazar, Bandar Road, Vijayawada-2
Cell No. 90524 55540
Now FUNCTION HALL OPENED for 300 persons
food tastes better with coca-cola

## డబ్ల్యుటీఏ ఫైనల్ టోర్నీలో సానియా జోడీ అద్భుత విజయం

సింగపూర్ : డబ్ల్యుటీఏ ఫైనల్ ఉమెన్స్ డబుల్స్ టైటిల్‌ను భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, స్విస్ టెన్నిస్ క్వీన్ మార్టినా హింగిస్ జోడీ కైవసం చేసుకుంది. ఆదివారం సింగపూర్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఈ జోడీ స్పెయిన్‌కు చెందిన ఎనిమిదో సీడ్ జోడీ గార్బైన్ ముగురుజా, కార్లా సౌరెజ్ నవర్రోలపై వరుస సెట్లతో 6–0, 6–3 తేడాతో అలవోకగా విజయం సాధించారు. శనివారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో సానియా జంట 6–4,6–2తో చైనీస్ తైపీకి చెందిన హావో చింగ్ చాన్, యంగ్ జాన్ చాన్ ద్వయాన్ని వరుస సెట్లలో ఓడించింది. టూర్ చాంపియన్ షిప్‌లో డబ్ల్యు టీఏ ఫైనల్స్ టోర్నీ ఈ సీజన్ చివరిది. అంతకు ముందు సానియా జోడీ రౌండ్ రాబిన్ లీగ్ మూడో మ్యాచ్‌లో టాప్ సీడ్‌గా బరిలో దిగిన ఈ జోడీ క్వార్టర్స్‌లో నాలుగో సీడ్ తిమియా బబోస్ (హంగేరీ), క్రిస్టినా మ్లెడోనోవిచ్(ఫ్రాన్స్)లను ఓడించింది. ఇది సానియా జోడీకి వరుసగా 22వ విజయం.


ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్
వివాహాది శుభకార్యాలకు కావలసిన అన్నిరకముల సామానులు సప్లై చేయబడును
కాటరింగ్ మా ప్రత్యేకత



ఉంగరాల ఖాజ

సెల్ : 94412 75466
88970 17411



ఉంగరాల బడే మియా

చిరునామా : ఎంపీపీ స్కూల్, వాటర్ ట్యాంక్ వద్ద, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా


## ప్రపంచకప్ వరకు ధోనీని కొనసాగించాలి



వీరేంద్ర సెహ్వాగ్

**న్యూఢిల్లీ :** రాబోయే వన్డే ప్రపంచ కప్ వరకు మహేంద్రసింగ్ ధోనీనే కొనసాగించాలని టీమిండియా మాజీ డ్యాషింగ్ బ్యాట్స్‌మన్ వీరేంద్ర సెహ్వాగ్ సూచించాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వీరూ త్వరలో మాస్టర్ సిరీస్‌లో ఆడబోతున్నాడు. ధోనీ ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేయడంతో పాటు అద్భుతమైన ముగింపునిస్తాడన్నాడు. టీమిండియా నుంచి తనను తప్పించడానికి ధోనీయే కారణమన్న ప్రచారాన్ని సెహ్వాగ్ కొట్టి పారేశాడు. మహీ చాలా మంచి వ్యక్తి అని, సీనియర్లను బాగా గౌరవిస్తాడని చెప్పాడు. కెప్టెన్సీని స్వీకరించిన తర్వాత చాలా మంది సీనియర్లతో కలసి ఆడడమే ఇందుకు నిదర్శనమని చెప్పాడు. కెప్టెన్సీ విషయంలో ధోనీతో తనకెప్పుడూ విభేదాలు రాలేదదని, మీడియాలో తమ గురించి వచ్చిన వార్తలు వాస్తవం కాదన్నాడు. ఫామ్‌లో లేకపోతే ఎవరినైనా జట్టులోంచి తొలగిస్తారన్నాడు. భారత్‌కు బెస్ట్ కెప్టెన్ ధోనీయే అని ప్రశంసించాడు.

## జైలు ఊచలతో ఫ్రీడం ట్రోఫీ!




**పూణే :** భారత్– దక్షిణాఫ్రికా దేశాల మధ్య జరుగుతున్న మహాత్మాగాంధీ – నెల్సన్ మండేలా ఫ్రీడం సిరీస్ విజేతలకు ఇచ్చే ట్రోఫీని ప్రత్యేకంగా తయారు చేయించాలని బీసీసీఐ భావిస్తోంది. స్వాతంత్ర్య ఉద్యమం సందర్భంగా గాంధీ బందీ అయిన ఎరవాడ జైలు నుంచి తన పోరాట సమయంలో మండేలా ఉన్న రాబిన్ ఐలాండ్ జైలు నుంచి ఊచలను తెచ్చి తయారు చేయాలని బోర్డు నిర్ణయించింది. వారిద్దరూ నివసించిన గదుల్లో కొన్ని ఊచలను ఒక చోటికి చేర్చి 'ఫ్రీడం ట్రోఫీ'కి మెరుగులు దిద్దాలనేది వారి ఆలోచన. దీంతో ఈ విషయాన్ని చెబుతూ తమకు రెండు ఊచలు ఇప్పించాల్సిందిగా బీసీసీఐ అధ్యక్షుడు శశాంక్ మనోహర్ స్వయంగా పూణేలోని జైళ్ల డీజీకి లేఖ రాశారు. ఈ లేఖ ప్రస్తుతం జైలు సూపరింటెండెంట్ వద్ద ఉంది.

## సీఎస్‌కే, ఆర్ఆర్ ఆటగాళ్లకూ కొత్త జట్లలో చోటు

**ముంబై :** మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణంలో రెండేళ్ల నిషేధానికి గురైన చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లలోని ఆటగాళ్ల భవితవ్యంపై స్పష్టత వచ్చింది. వారిని ఒక్కో జట్టు నుంచి గరిష్ఠంగా ఐదుగురు ఆటగాళ్లను రెండు కొత్త జట్లకు పంచుతారు. ఏ ఐదుగురు ఆటగాళ్లను ఎంపిక చేసుకోవాలనేది ఆయా ఫ్రాంచైజీలకు వదిలేస్తారు. ఇరు జట్లలో మిగిలిన ఆటగాళ్లను వేలం ద్వారా అన్ని జట్లకు అందుబాటులోకి తెస్తారు. డిసెంబరు రెండో వారంలో కొత్త జట్లు ఏమిటనేది తెలుస్తుంది. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఉన్న నగరాలు కాకుండా దేశంలోని ఏ నగరాన్నైనా తమ సొంత వేదికగా చేసుకునే అవకాశం ఫ్రాంచైజీలకు కల్పిస్తున్నారు.

## విశ్వనాథన్ ఆనంద్ ఓటమి

**బిల్‌బావ్ (స్పెయిన్) :** బిల్‌బావ్ మాస్టర్స్ చెస్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ టైటిల్ నిలబెట్టుకోవడం కష్టమే. వరుసగా మూడు రౌండ్లలో డ్రా చేసుకున్న ఆనంద్ నాలుగో రౌండ్లో ఓటమిపాలయ్యాడు. ప్రస్తుతం ఆనంద్ మూడో స్థానంలో, అనీష్ గిరి అగ్రస్థానంలో, సో వెస్లీ (అమెరికా) రెండో స్థానంలో కొనసాగుతున్నారు. టోర్నీలో మరో రెండు రౌండ్లు ఉన్నాయి.

## సచిన్ రికార్డుల కోసం ఆడలేదు

**ముంబై :** భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఎన్నడూ రికార్డులు, గణాంకాల కోసం ఆడలేదని మాజీ క్రికెటర్ అజిత్ వాడేకర్ అన్నాడు. సచిన్ టాలెంట్‌ను పూర్తిగా వినియోగించుకోలేదని, ట్రిపుల్, డబుల్ సెంచరీలు చేయగలిగే సత్తా ఉన్నా చేయలేకపోయాడని మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ఇటీవల అభిప్రాయపడ్డాడు. దీనిపై స్పందించిన వాడేకర్, జట్టును గెలిపించడం ఎలాగో తెలిసిన ఆటగాడు సచిన్ అన్నాడు. ముంబై అటగాళ్లపై ఉత్తరాది ఆటగాళ్లకు వ్యతిరేకత ఉందని, కపిల్‌కు అయిష్టమని చెప్పాడు. అత్యధిక పరుగులు చేసిన సచిన్ ఎప్పటికీ దిగ్గజమేనన్నాడు.


చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు
(ప్రభుత్వ రంగ సంస్థ)

డిపాజిట్లపై ఆకర్షణీయమైన మా వడ్డీ రేట్లు

| Time | పబ్లిక్ | వయోవృద్ధులు |
|---|---|---|
| 15 రోజుల నుండి 45 రోజుల వరకు | 6.50% | 7.00% |
| 46రోజుల నుండి 90రోజుల వరకు | 6.75% | 7.25% |
| 91రోజుల నుండి 179రోజుల వరకు | 7.00% | 7.50% |
| 180 రోజుల నుండి 12 నెలల వరకు | 7.50% | 8.00% |
| 1సంవత్సరము నుండి 2సంవత్సరములలోపు | 8.25% | 8.75% |
| 2సంవత్సరము ఆపైన | 8.00% | 8.50% |

- నెలనెల స్థిర మొత్తాలు జమచేసుకునే రికవరింగ్ డిపాజిట్, ఆర్.డి. ప్లస్ డిపాజిట్ పథకములు కలవు.
- ఐ.ఎఫ్.ఎల్.ఐ వారి జీవిత మరియు ప్రమాద బీమా పాలసీలు కలవు.
- నగదు బదిలీ, డీ.డీ మరియు లాకర్ల సౌకర్యములు కలవు.
- ప్రతి రోజు బంగారు నగల పైఋణములు ఇవ్వబడును.
- ఇంటి నిర్మాణమునకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు, వ్యాపార, చిన్న సూక్ష్మ పరిశ్రమలకు ఋణాలు మరియు విద్యా ఋణములు ఇవ్వబడును.

బ్రాంచి మేనేజర్స్ : ఫోన్ నెం:
(రాయపూడి) 08645 - 244266 (తుళ్ళూరు) 08645 - 244969
(ఉండవల్లి) 08645 - 273477 (అనంతవరం) 08645 - 281101
(పెనుమాక) 08645 - 259170 (నిడమర్రు) 08645 - 232381




# లోఫర్

పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సీకల్యాణ్ నిర్మిస్తున్న చిత్రం లోఫర్. ఈ చిత్రంలో వరుణ్‌తేజ్ సరసన ముంబై నటి దిశా పటానీ కథానాయకిగా నటిస్తున్నారు. దీని చిత్రీకరణ శనివారంతో ముగిసింది. ఇదే విషయాన్ని దర్శక, నిర్మాతలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పూరి చాలా స్పీడుగా వర్క్ చేస్తారని అందరికీ తెలిసిందే...

ఈ చిత్రాన్ని కూడా అలాగే స్పీడుగా పూర్తి చేశారు. దిశాపటానీ మాట్లాడుతూ ఈ చిత్రంలో హైదరాబాదీ అమ్మాయిగా నటించానన్నారు. మన పక్కింటి అమ్మాయి తరహాలో తన పాత్ర ఉంటుందని, ఎప్పుడూ సంతోషంగా ఉండే అమ్మాయిగా నటించాని అన్నారు. వినోదం, శృంగారంతో కూడిన కుటుంబ కథా చిత్రమిది అని చెప్పారు. ఈ చిత్రంలోని తల్లీకొడుకుల మధ్య సెంట్‌మెంట్ సన్నివేశాలు ప్రేక్షకుల మనసులను తాకుతాయన్నారు. పక్కా మాస్ చిత్రంగా తయారవుతున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులకు దగ్గరవుతుందన్న నమ్మకం తనకు ఉన్నదని వరుణ్ అన్నారు. అయితే ఈ చిత్రంపేరును 'మా అమ్మ సీతామహాలక్ష్మి' గా మారుస్తారని ప్రచారం జరుగుతుంది.



## శంకరాభరణం

క్రైం కామెడీదచీశీఅవగలతో రూపొందుతున్న చిత్రం శంకరాభరణం. కోన వెంకట్ డైలాగులను అందించారు. చిత్రానికి ఉదయ్ నందనవనం డైరెక్టర్ గా ఉన్నారు. నిఖిల్ సిద్ధార్థ, నందిత రాజ్ ముఖ్యతారాగణంగా ఎంవీవీ సత్యన్నారాయణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సంగీతం ప్రవీణ్,


**Muhammadia High School**

English Medium

#39-5-74, Masjid Street, First Right,
Labbipet, Vijayawada - 10.
Ph: 0866-6614111, 6624111.

**ప్రత్యేకతలు**

- ▲ ఇంగ్లీషు మీడియం
- ▲ టాటా క్లాస్ ఎడ్జ్ ఇ లెర్నింగ్ విద్యా విధానం
- ▲ అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది
- ▲ అనుభవజ్ఞులైన బహుముఖ వికాసానికి అవిరళ కృషి
- ▲ కో కరిక్యులర్, ఎక్స్ట్రా కరిక్యులర్ (బోధన, బోధనేతర)
- ▲ కార్యక్రమాల మేళవింపు
- ▲ వ్యక్తిగత శ్రద్ధ, ప్రత్యేక పర్యవేక్షణ
- ▲ విలువల ఆధారిత ప్రయోజనాత్మక విద్య
- ▲ అత్యాధునిక విద్యా విజ్ఞాన బోధన
- ▲ స్పోకెన్ ఇంగ్లీషుపై ప్రత్యేక ప్రాధాన్యత
- ▲ క్రమబద్ధమైన దీనియాత్ తరగతులు
- ▲ సమర్ధలైన మహిళా బోదన, బోధనేతర సిబ్బంది
- ▲ విద్యార్థులకు వాహన సదుపాయం



**DECCAN TOBACCO**

(Export House Recognised by Government of India)

Opp.Sankara Eye Hospital, NH-5,
PEDAKAKANI-522 509, Guntur Dist.,
Andhra Pradesh, India
Phone: 0863-2231184
E-Mail: info@deccantobacco.com

&

**MOHAMMED KHAN & SONS JEWELLERS**

Gold & Diamond Jewellery Merchants
5-37-221, 4th Line, Brodiepet, Guntur
- 522 002, 0863 - 2230046, 2233213
VIJAYAWADA | RAJAHMUNDRY| KAKINADA | HANUMAKONDA | VISAKHAPATNAM


# అల్లు ఇల్లు

అల్లు అర్జున్ స్టయిలే కాదు... హైదరాబాద్‌లోని ఇల్లు కూడా ఎంత రిచ్‌గా ఉంటుందో ఒకసారి చూడండి.. ఇంటీరియర్ డిజైనింగ్‌లో పేరెన్నిక గన్న అమిర్, షమీర్ సారధ్యంలో పెట్టే ఆకారంలోని ఇంట్లో ఎన్ని హంగులు సమకూర్చారో...



బాక్సు ఆకారంలో ఉన్న ఇల్లు



. కేవలం గ్లాస్‌తోనే చేసిన డైనింగ్‌టేబుల్, తెల్లటి బెంచ్, అందమైన వ్యూ...






ఆకాశం కనిపించే బాత్‌రూంఎటాచ్ బాత్‌రూం కలిగిన అందమైన బెడ్‌రూం ..



లివింగ్‌రూంలోని సిమెంటు కుర్చీలు అత్యాధునికమైన ఫ్లోరింగ్ టచ్‌తో ఎంత మోడ్రన్‌గా ఉన్నాయో..



టైల్స్ అతికించిన ఆకాశం కనిపించే బాత్‌రూం, మొక్కలు, వాష్‌బేసిన్ ...



జలకాలాటకు సిద్ధంగా ఉన్న స్విమ్మింగ్‌పూల్

Editor-in-Chief : Pattan H Khan, Printed and Published by him, Owner: Pattan H Khan APTEL14598. Printed at Jagathi Publications Ltd., D.No. 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist., A.P.. Cell : 94406 62699, email : rv@rajadhanivartalu.com